# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :25 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శనివారం 22-03-2025 | పేజీలు:4 వెల: 2.00


## కొడుకును దారుణంగా చంపిన తల్లి..

భద్రాద్రి కొత్తగూడెం:లక్ష్మీదేవిపల్లి మండలం న్యూ గొల్లగూడెలో దారుణ ఘటన చోటుచేసుకుంది. మద్యం మత్తుకు బానిసై డబ్బులు ఇవ్వమని వేధిస్తున్న కొడుకును, తల్లే హత్య చేసిన సంఘటన కలకలం రేపుతోంది.కొడుకు రాజ్ కుమార్ వేధింపులు తట్టుకోలేక తల్లి దూడమ్మ సంచలన నిర్ణయం తీసుకుంది. కొడుకును కాళ్లు కట్టేసి, కొట్టి ఉరివేసి హత్య చేసింది. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి ఆధ్వర్యంలో విచారణ కొనసాగుతోంది.మరోవైపు.. ఇంటి ముందు నిద్రిస్తున్న కొడుకును ఇనుప రాడ్డుతో కొట్టి హత్యకు ఒడిగట్టింది తల్లి. హత్యకు భార్య కూడా సహకరించడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. మొదట అనుమానాస్పద మృతిగా వందతులు వచ్చినా.. దారుణ హత్య చేశారని పుకార్లు వినిపించాయి. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం హన్మాపూర్ గ్రామంలో బుధవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన బక్కని వెంకటేష్ వ్యవసాయం చేస్తూ జీవించేవాడు. తల్లి భార్య ఇద్దరు పిల్లలతో కలిసి ఉండేవాడు. మంగళవారం రాత్రి ఇంటి ఆవరణలో నిద్రించాడు.

## సిద్దిపేటకు చేరిన గోదావరి కన్నీటి గోస పాదయాత్ర..



సిద్దిపేట: కాంగ్రెస్ 15 నెలల పాలనలో సాగునీరు, తాగు నీరు ఇవ్వకుండా అటు రైతులను, ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరి కన్నీటి గోస పేరుతో ఐదు రోజులుగా ఆయన చేస్తున్న మహా పాదయాత్ర సిద్దిపేటకు చేరింది. ఈ సందర్భంగా సిద్దిపేట పట్టణం లోని రెడ్డి సంక్షేమ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ముందు అమలుకు సాధ్యంకాని హామీలను ఇచ్చి గతం బీఆర్ఎస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేసి అబద్ధపు పునాదుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని విమర్శించారు. గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టులు కుంగాయని అబద్ధం ప్రచారం చేసి ఇప్పుడు రైతులకు, ప్రజలకు సాగు తాగునీరు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు.నీళు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దని కేసీఆర్ మిషన్ కాకతీయ ద్వారా పునరుద్ధరణ చేశారని, ప్రతి ఎకరాకు నీళ్లు అందాలనే గొప్ప సంకల్పం చేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ దశను మార్చిన అపర భగీరథుడు కేసీఆర్ అని.. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్నికల సమయంలో అనేక అబద్ధాలు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం సేఫ్ అని చెప్పారని, మేడిగడ్డ నుంచి నీళ్లు ఎత్తిపోసి వివిధ దశల ద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామలం చేయాలని కేసీఆర్ చూశారని గుర్తు చేశారు.కేసీఆర్‌కు మంచి పేరు రాకుండా ప్రాజెక్టును ఎండబెట్టారన్నారు. గోదావరి నది 365 రోజులు నాడు సజీవంగా ఉండేదని, అసమర్థత కాంగ్రెస్ పాలన వల్ల గోదావరి నది ఎండిపోయిందన్నారు. కేసీఆర్ మీద కోపంతో ప్రజలను ఇబ్బంది పడుతున్నారన్నారు. అందుకే ఎండిపోయిన గోదావరి నుంచి 180 కి.మీ పాదయాత్ర చేపట్టామని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలన్నారు. నాడు ఉన్న గోదావరి లాగా నీళ్లు రావాలని, లేకపోతే మూకుమ్మడిగా ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.

## రెండేళ్లలో 38 విదేశీ పర్యటనలు చేపట్టిన ప్రధాని మోదీ..

ప్రధాని మోదీ విదేశీ పర్యటనలకు అయిన ఖర్చు వివరాలను కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. 2022 నుంచి 2024 డిసెంబర్ వరకూ ప్రధాని 38 విదేశీ పర్యటనలకు వెళ్లినట్లు తెలిపింది. ఈ పర్యటనలకు గానూ రూ.258 కోట్లు ఖర్చైనట్లు ప్రకటించింది.గత మూడేళ్లలో విదేశీ పర్యటనలకు మోదీ వెళ్లినప్పుడు వివిధ ఏర్పాట్ల కోసం అక్కడి దౌత్య కార్యాలయాలు ఎంత ఖర్చు చేశాయో వెల్లడించాలని రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఖర్గే ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెరిటా లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2022 మే నుంచి 2024 డిసెంబర్ వరకూ ప్రధాని 38 విదేశీ పర్యటనలకు వెళ్లినట్లు తెలిపారు. ఈ పర్యటనలకు గానూ రూ.258 కోట్లు ఖర్చైనట్లు వెల్లడించారు.2022-24 మధ్య ప్రధాని మోదీ అమెరికా, జపాన్, జర్మనీ, కువైట్, డెన్మార్క్, ఫ్రాన్స్, యూఏఈ, నేపాల్, ఇండోనేషియా, ఆస్ట్రేలియా, ఈజిప్ట్, దక్షిణాఫ్రికా, గ్రీస్, పోలాండ్, ఉక్రెయిన్, రష్యా, ఇటలీ, బ్రెజిల్, గయానాలో పర్యటించారు. 2022 మేలో ప్రధాని తన విదేశీ పర్యటనను జర్మనీతో ప్రారంభించారు. 2024 డిసెంబర్‌లో కువైట్‌తో తన పర్యటనలు ముగిశాయి. ఇందులో అత్యధికంగా 2023 జూన్‌లో జరిగిన అమెరికా పర్యటనకు రూ.22కోట్లు ఖర్చు అయినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. గతేడాది సెప్టెంబరులో మోదీ అమెరికా వెళ్లినప్పుడు రూ.15.33 కోట్లు



ఖర్చు అయినట్లు పేర్కొంది. ఇక మే 2022లో ప్రధాని నేపాల్ పర్యటనకు రూ.80 లక్షలు, మే 2023లో జపాన్ పర్యటనకు రూ.17.19 కోట్లు ఖర్చైనట్లు వివరించింది.ఇక 2014కి ముందు అప్పటి ప్రధానులు చేసిన విదేశీ పర్యటనలకు సంబంధించిన ఖర్చుల వివరాలను కూడా మంత్రి వెల్లడించారు. 2011లో అప్పటి ప్రధాని అమెరికా పర్యటనకు రూ.10.74 కోట్లు ఖర్చైనట్లు తెలిపారు. అదే ఏడాది ఫ్రాన్స్ సందర్శనకు రూ.8.33 కోట్లు, 2013లో రష్యా సందర్శనకు రూ.9.95 కోట్లు, 2013లో జర్మనీ పర్యటనకు రూ.6 కోట్లు ఖర్చైనట్లు వెల్లడించారు.

## రణరంగంగా కర్ణాటక అసెంబ్లీ

హనీ ట్రాప్‌వ్యవహారం కర్ణాటక అసెంబ్లీని కుదిపేసింది. కేంద్ర మంత్రులతో సహా దాదాపు 48 మంది రాజకీయ నాయకులు హనీ ట్రాప్‌లో చిక్కుకున్నట్టు కర్ణాటక సహకార శాఖ మంత్రి రాజన్న గురువారం రాష్ట్ర అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ సమస్య ఏ ఒక్క రాజకీయ పార్టీకో పరిమితం కాదని, దీనిపై ఉన్నత స్థాయి దర్యాప్తు జరగాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలు కర్ణాటక రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ విషయాన్ని నేడు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష బీజేపీ నేతలు లేవనెత్తారు. హనీట్రాప్ వ్యవహారంపై చర్చకు పట్టుబద్దారు. అయితే, ఇవేవీ పట్టించుకోకుండా కర్ణాటక ప్రభుత్వం ముస్లిం కోటా బిల్లును అసెంబ్లీలో స్పీకర్ పాస్ చేశారు. దీంతో సభ రణరంగంగా మారింది. హనీ ట్రాప్‌పై విచారణను పక్కనపెట్టి ప్రభుత్వం ముస్లిం కోటా బిల్లును పాస్ చేయడాన్ని విమర్శిస్తూ.. స్పీకర్ చుట్టూ చేరి నిరసన తెలిపారు. తమ చేతుల్లోని ముస్లిం కోటా బిల్లు ప్రతులను చించి స్పీకర్‌పై వేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ప్రభుత్వ టెండర్లలో ముస్లిం కాంట్రాక్టర్ల కు నాలుగు శాతం కోటా ఇచ్చేందుకు ప్రభుత్వం చట్టం తెచ్చిన విషయం తెలిసిందే. అయితే, ఈ బిల్లును బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇది రాజ్యాంగ విరుద్ధమని.. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంపై కోర్టుకు వెళ్తామని చెబుతోంది.ప్రభుత్వ టెండర్లలో ముస్లిం



కాంట్రాక్టర్ల కు నాలుగు శాతం కోటా ఇచ్చేందుకు కర్ణాటక సర్కారు నిర్ణయం తీసుకున్నది. ఇందుకోసం రూపొందించిన బిల్లుకు గత వారం రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కర్నాటక ట్రాన్స్‌పరెన్సీ ఇన్ పబ్లిక్ ప్రొక్యూర్మెంట్ చట్టంలో సవరణ తీసుకురానున్నారు. కేటీపీపీ చట్టంలో క్యాటగిరీ 2బీ కింద రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయనున్నట్లు సీఎం సిద్ధరామయ్య అసెంబ్లీలో ప్రకటించారు. క్యాటగిరీ 2బీలో ముస్లిం కాంట్రాక్టర్లు ఉంటారన్నారు. క్యాటగిరీ 1 కింద ఎస్సీ, ఎస్టీలు, క్యాటగిరీ 2ఏ కింద వెనుకబడిన తరగతులు వారుంటారు. కేటీపీపీ చట్టం ప్రకారం క్యాటగిరీ 2బీ కింద ఉన్న ముస్లిం కాంట్రాక్టర్లు సుమారు రెండు కోట్ల మేర ప్రభుత్వ పనులు చేసేందుకు అర్హులు అవుతారు

## విమానం గాల్లో ఉండగా ప్రయాణికుడు మృతి

విమానం గాల్లో ఉండగా ఓ ప్రయాణికుడు మృతి చెందిన ఘటన కలకలం రేపుతోంది. ఎయిర్ ఇండియాకు చెందిన విమానం (AI2845) శుక్రవారం ఉదయం ఢిల్లీ నుంచి లక్నోకు వెళ్లింది. అయితే, లక్నోలోని చౌదరి చరణ్ సింగ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో 8:10 గంటలకు ల్యాండ్ కాగానే ప్రయాణికులంతా దిగేందుకు సిద్ధమయ్యారు.అయితే, విమానంలోని ఓ ప్రయాణికుడు మాత్రం చలనం లేకుండా తన సీట్లోనే ఉన్నాడు. దీంతో సిబ్బంది ఆ ప్రయాణికుడిని సంప్రదించేందుకు ప్రయత్నించగా ఎలాంటి స్పందనా రాలేదు. దీంతో విమానంలో ఉన్న వైద్యులు ఆ ప్రయాణికుడిని పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడిని అసిఫుల్లా అన్సారీగా గుర్తించారు. అతడి మరణానికి గల కారణాలు మాత్రం తెలియరాలేదు. పోస్టుమార్టం నివేదిక తర్వాత అసిఫుల్లా మృతికి ఖచ్చితమైన కారణం తెలుస్తుందని పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు



చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

## ఎనుముల వారి పాలనలో ఎన్ని భూములు ఖతం పట్టిస్తారో: హరీశ్ రావు

హైదరాబాద్: ఎన్నికల ముందు మార్పు పేరుతో వాగ్దానాలు ఇచ్చారని, ఎన్నికల తర్వాత ఆ వాగ్దానాలను ఏమార్చరని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఎన్నికల ముందు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామన్నారని, ఇప్పుడేమో ఎల్ఆర్ఎస్ కోసం ప్రజల నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రుణమాఫీకి రూ.31 వేల కోట్లు సమీకరించుకున్నట్లు చెప్పారని, రూ.20 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసినట్లు ఒప్పుకున్నారని వెల్లడించారు. శాసన సభలో బడ్జెట్‌పై చర్చను హరీశ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఏడాది బడ్జెట్ రూ.2 లక్షల 91 వేల 159 కోట్లు అని గొప్పగా చెప్పుకున్నారు. ఇవి అవాస్తవిక అంచనాలని నేను ఆనాడే చెప్పాను. వారు కాదు పొమ్మన్నరు. రివైజ్డ్ ఎస్టిమేషన్‌లో రూ.27 వేల కోట్లు తక్కువ చేసి చూపారు. ముఖ్యమంత్రేమో రూ.60 నుంచి రూ.70 వేల కోట్లు తక్కువగా వస్తాయని స్వయంగా చెప్పారు. అంటే అంచనా అవాస్తవం అని తేలిపోయింది. 'ఈ కొటేషన్ ఎవరు చెప్పారోగానీ కాంగ్రెస్ కోసమే చెప్పారు. ఎన్నికలకు ముందు



మార్పు పేరిట వాగ్దానాలు ఇచ్చారు. ఎన్నికలు అయ్యాక ఆ వాగ్దానాలనే ఏమార్చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వడ్డీ లేని రుణాలకు సంబంధించి ఈరోజు వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేసింది లేదు. వడ్డీ లేని రుణాల పరిమితిని గత ప్రభుత్వంలో మేం ఇచ్చిన 5లక్షలకు మించి పెంచింది లేదు. ఇదే శాసనసభలో మేము అడిగిన ప్రశ్నకు సమాధానంగా 5లక్షల వరకే వడ్డీ అందుతుందని ప్రభుత్వమే స్పష్టంగా చెప్పింది.

## తూకానికి అమ్మే పనిలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం: కేటీఆర్

హైదరాబాద్: కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యమని, ఆ రెండు పార్టీలకు తెలంగాణ ప్రయోజనాలు, అభివృద్ధి, ఆకాంక్షలు పట్టవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆ పార్టీల ప్రజాప్రతినిధులు కొత్త పరిశ్రమలు కావాలని అడగరని, ఉన్న పరిశ్రమలను ఉంచాలని కోరరని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూల్చే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా, తూకానికి అమ్మే పనిలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఉన్నాయని మండిపడ్డారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరని, ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరని ధ్వజమెత్తారు. అందుకే మంటికైనా ఇంటోడే కావాలని ఊరికే అనలేదన్నారు. 'బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరు. ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరు. బీజేపీ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ నోరు తెరిచి దీని గురించి మాట్లాడరు. కాంగ్రెస్ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, 64 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ ఈ అన్యాయాన్ని ప్రశ్నించరు. కొత్త పరిశ్రమలు కావాలని అడగరు, ఉన్న పరిశ్రమలను ఉంచాలని



అడగరు.కూల్చే పనిలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, తూకానికి అమ్మే పనిలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఉన్నాయి. అందుకే మంటికైనా ఇంటోడే కావాలని ఊరికే అనలేదు. ఈ కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యం. తెలంగాణ ప్రయోజనాలు, తెలంగాణ అభివృద్ధి, తెలంగాణ ఆకాంక్షలు ఈ పార్టీలకు పట్టవు.' అని కేటీఆర్ విమర్శించారు.

## ట్రంప్ మరో సంచలనం.. విద్యాశాఖ మూసివేత ఆర్డర్లపై సంతకం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలో విద్యాశాఖ ను మూసివేశారు. ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. %అమెరికా విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెస్తానని ట్రంప్ గతంలో చెప్పిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఇప్పటికే ఆ శాఖలో భారీగా ఉద్యోగులను తొలగించారు. ఇప్పుడు విద్యాశాఖనే మూసివేస్తూ ఉత్తర్వులపై సంతకం చేశారు. గురువారం వైట్‌హౌస్ (%ఔస్త్రటివ ఎశీబంవ%)లో పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్.. విద్యాశాఖ మూసివేత ఆర్డర్లపై సంతకాలు చేశారు. దీన్ని త్వరలోనే అమలు చేయనున్నట్లు ఈ సందర్భంగా ట్రంప్ ప్రకటించారు. ఈ శాఖ ద్వారా ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని వ్యాఖ్యానించారు. అంతేకాదు విద్యాశాఖ అధికారులను రాష్ట్రాలకు తిరిగి ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. అయితే, విద్యార్థుల ఫీజుల రాయితీలు, కొన్ని ముఖ్యమైన పథకాలను మాత్రం



కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయంపై డెమోక్రాట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఆటోను ఢీకొట్టిన లారీ.. గాయపడ్డ 15 మంది

నర్సింహులపేట, మార్చి 21: మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగారం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం ఉదయం కూలీలతో వెళ్తున్న ఆటోను పెద్దనాగారం స్టేజి సమీపంలో ఓ లారీ ఢీకొట్టింది. దీంతో 17 మంది గాయపడ్డారు. వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండగా, మరో 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన 14 మంది, ఫతేపుంర గ్రామానికి చెందిన ముగ్గురు మొత్తం 17 మంది మహిళా కూలీలు ఖమ్మం జిల్లా తిరుమలాయపాలంలో మిర్చి ఏరడానికి ఆటోలో వెళ్తున్నారు. ఈ క్రమంలో పెద్దనాగారం స్టేజీ సమీపంలోని ఇటుకల బట్టి వద్ద ఎదురుగా వస్తున్న లారీ.. ఆటోను ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన ఆటో రోడ్డు పక్కన ఉన్న ముళ్ల పొదల్లోకి దూసుకెళ్లింది. అందులో ఉన్నవారంతా చెల్లాచెదురుగా పడిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు





హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మూడు అంబులెన్సుల్లో మహబూబాబాద్ ఏరియా దవాఖానకు తరలించారు. గాయపడినవారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు వెల్లడించారు. వారిలో ఇద్దరిని మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు.

## ఢిల్లీ హైకోర్టు జడ్జి ఇంట్లో అగ్నిప్రమాదం.. పెద్ద మొత్తంలో నగదు స్వాధీనం

ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి బంగ్లాలో భారీగా నగదు పట్టుబడింది హైకోర్టు జడ్జి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో ఇటీవలే అగ్నిప్రమాదం జరిగింది. ఆ సమయంలో ఆయన నగరంలో లేరు. దీంతో కుటుంబ సభ్యులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపుచేశారు. ఆ తర్వాత బంగ్లాలో పెద్ద మొత్తంలో నగదును గుర్తించి అధికారులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న అధికారులు ఆ నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మొత్తం లెక్కల్లో చూపని నగదుగా గుర్తించారు.%ఇక ఈ విషయాన్ని తెలుసుకున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా .. కొలీజియం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కొలీజియం సిఫార్సు మేరకు జస్టిస్ యశ్వంత్ వర్మపై బదిలీ వేటు వేశారు. ఆయన్ని అలహాబాద్ హైకోర్టు కు బదిలీ చేసినట్లు సంబంధితన వర్గాలు తాజాగా వెల్లడించాయి. కాగా, యశ్వంత్ వర్మ గతంలో అలహాబాద్‌లోనే పనిచేశారు. 2021 అక్టోబర్‌లో ఢిల్లీకి వచ్చారు. అయితే, జస్టిస్ వర్మను బదిలీ చేయడం వల్ల న్యాయవ్యవస్థ ప్రతిష్ట దెబ్బతింటుందని, న్యాయ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతుందని కొలీజియంలోని కొంతమంది న్యాయమూర్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం



నేపథ్యంలో జస్టిస్ వర్మ స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని వారు కోరారు. మరోవైపు జస్టిస్ వర్మపై దర్యాప్తు, అభిశంసన చర్యలు ప్రారంభించేందుకు కూడా చర్చలు జరుగుతున్నట్లు సదరు వర్గాలు తెలిపాయి.

## ఆస్తి పన్ను వసూలు కోసం వారెంట్లు జారీ

అబిడ్స్, మార్చి 20 : జీహెచ్ ఎంసీ 14వ సర్కిల్ కార్యాలయం పరిధిలో ఆస్తి పన్ను బకాయిలను వసూలు చేసేందుకు అధికారులు వారెంట్లను జారీ చేస్తున్నారు. మొత్తం టార్గెట్ 93 కోట్లు ఉండగా ఇప్పటివరకు 55 కోట్ల ఆస్తి పన్ను వసూలైంది. అయితే ఆస్తి పన్ను ఎక్కువగా బకాయి పడిన 112 మందికి వారెంట్లను జారీ చేసినట్లు డిప్యూటీ కమిషనర్ లావణ్య తెలిపారు. వారెంట్లు జారీ చేసినా స్పందించని 62 ఆస్తులను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

### సిటీ సెంటర్ మాల్ బకాయి రూ.2 కోట్లు

ఖైరతాబాద్: ఆస్థి పన్నుల ఎగవేతదారులపై జీహెచ్ఎంసీ కఠినంగా వ్యవహరిస్తోంది. సంవత్సరాల తరబడి పన్ను చెల్లించకుండా ఎగవేసిన ఓ భవనాన్ని సీజ్ చేసేందుకు యత్నించగా, సాయంత్రం వరకు ఉత్కంఠ కొనసాగింది. ఎట్టకేలకు చెల్లించడంతో అధికారులు వెనుదిరిగారు. వివరాల్లోకి వెళితే సర్కిల్ 18 పరిధిలోని బజంరాహిల్స్ రోడ్ నం.1లో హెచ్ఎఫ్సీ బ్యాంకు ఉన్న భవనానికి భారీగా పన్నులు పెండింగ్ ఉండడంతో రెడ్ నోటీసులు, వారెంట్లు సైతం జారీ చేసినా బేఖాతరు చేశారు. దీంతో గురువారం అధికారుల బృందం ఆ భవనాన్ని సీజ్ చేసేందుకు వెళ్లింది.

## సంపాదకీయం

**శనివారం 22-03-2025**

# డిపాజిటర్లకు మరింత భీమా

బ్యాంకు డిపాజిట్లపై బీమా పరిమితి మరోసారి తెరపైకి వచ్చింది. డిపాజిట్లపై ప్రస్తుతం ఉన్న అయిదు లక్షల రూపాయల బీమా పరిమితిని పెంచాలన్న యోచన ఉందన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలతో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. బ్యాంకు డిపాజిట్లపై బీమా పరిమితి మరోసారి తెరపైకి వచ్చింది. డిపాజిట్లపై ప్రస్తుతం ఉన్న అయిదు లక్షల రూపాయల బీమా పరిమితిని పెంచాలన్న యోచన ఉందన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలతో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు నానాటికీ తీవ్రమవుతున్న బ్యాంకుల వైఫల్యాలు, మరోవైపు పెరుగుతున్న ఆర్థికావసరాల దృష్ట్యా బీమా పరిమితిని పెంచడం అత్యావశ్యకం. దేశంలో సహకార బ్యాంకుల వైఫల్యాలకు అంతేలేదు. గత రెండు దశాబ్దాలలో వందల కొద్దీ సహకార బ్యాంకులు విఫలమయ్యాయి. ఫలితంగా సకాలంలో తమ సొమ్మును వెనక్కి తీసుకోలేక లక్షలాది మంది డిపాజిటర్లు ఆర్థికంగా ఛిద్రమయ్యారు. ఇటీవల చోటుచేసుకున్న న్యూ ఇండియా కోఆపరేటివ్ బ్యాంకు వైఫల్యం డిపాజిటర్లను ఆందోళనకు గురిచేసింది. ఈ ఉదంతం బ్యాంకు డిపాజిట్లపై ప్రస్తుతమున్న బీమా పరిమితిని పెంచాలన్న వాదనకు మరింత బలం చేకూర్చింది. 2001లో మాధవపుర మర్కంటైల్ కో-ఆపరేటివ్ బ్యాంకు వైఫల్యం, 2019లో జరిగిన పీఎంసీ (పంజాబ్ అండ్ మహారాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంకు) వైఫల్యం వల్ల సాధారణ డిపాజిటర్లు తీవ్రంగా నష్టపోయారు.

కష్టార్జితాలను కోల్పోయి...

దేశ బ్యాంకింగ్ రంగ ప్రస్థానంలో బ్యాంకుల వైఫల్యాలు కోకొల్లలు. ఏదైనా బ్యాంకు విఫలమైతే అందరికంటే ముందు ప్రభావితమయ్యేది డిపాజిటర్లే. బ్యాంకులో దాచుకున్న డబ్బు తిరిగి తీసుకోలేక, అసలు ఆ సొమ్ము తిరిగి వస్తుందో లేదో తెలియక తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంటున్నారు. 1962కు ముందు చోటుచేసుకున్న బ్యాంకుల వరస వైఫల్యాల వల్ల డిపాజిటర్లు పెద్దయెత్తున నష్టపోయారు. 1960లో సంభవించిన పాలై సెంట్రల్ బ్యాంకు, లక్ష్మీ బ్యాంకుల వైఫల్యాలు దేశ బ్యాంకింగ్ వ్యవస్థను కుదిపేశాయి. డిపాజిటర్లు భారీసంఖ్యలో రోడ్డున పడ్డారు. అప్పట్లో బ్యాంకుల వైఫల్యాలు పార్లమెంట్‌లో చర్చనీయాంశంగా మారడంతో ప్రభుత్వం డిపాజిట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ చట్టం, 1961ను తీసుకొచ్చింది. ఆ తరవాత 1962లో డిపాజిట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(డీఐసీఐ)ను ఏర్పాటు చేశారు. డీఐసీఐ 1978లో క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను విలీనం చేసుకోవడంతో అప్పట్నుంచి ఆ సంస్థ డీఐసీజీసీగా కొత్త రూపు సంతరించుకుంది. అప్పటి వరకూ మూతపడ్డ వందలాది బ్యాంకుల డిపాజిటర్లు ఎటువంటి బీమా సౌకర్యం లేక తీవ్రంగా నష్టపోయారు. డిపాజిట్ బీమా కార్పొరేషన్ ప్రారంభమైన తొలినాళ్లలో డిపాజిట్ బీమా మొత్తం ఒక్కో డిపాజిటర్‌కు రూ.5 వేల వరకు ఉండేది. ఆ తరవాత బీమా మొత్తాన్ని అంచెలంచెలుగా 1993 నాటికి రూ.లక్షకు, చివరగా 2020లో రూ.5లక్షలకు పెంచారు. ప్రస్తుతం దేశంలో ఉన్న అన్ని వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులు, పట్టణ సహకార బ్యాంకులు, లోకల్ ఏరియా బ్యాంకులు, చిన్న ఫైనాన్స్ బ్యాంకులు డిపాజిట్ బీమా పథకం కిందకు వస్తాయి.

పరిమితిని ఎందుకు పెంచాలంటే...

ఏటా దాదాపు 10 దాకా సహకార బ్యాంకులు వైఫల్యం చెందుతున్నాయి. వాటిలో అత్యధిక శాతం పట్టణ సహకార బ్యాంకు(యూసీబీ)లే. దీనివల్ల లక్షలాది మంది డిపాజిటర్లు ఆర్థిక అగచాట్లు ఎదుర్కొంటున్నారు. సాధారణంగా యూసీబీలు, గ్రామీణ సహకార బ్యాంకులు వాటి డిపాజిట్లపై ఇతర వాణిజ్య బ్యాంకులకంటే 1-2 శాతం దాకా అధిక వడ్డీని ఇస్తుంటాయి. దీంతో మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలు, సీనియర్ సిటిజన్లు, చిరు వ్యాపారులు, కార్మికులు, కర్షకులు ఆ బ్యాంకుల్లో డిపాజిట్లు వేయడానికి మొగ్గు చూపుతున్నారు. అయితే ఆ బ్యాంకులు విఫలమైన సందర్భాల్లో వారంతా రోడ్డున పడుతున్నారు. ఆర్థిక నిరక్షరాస్యత కారణంగా డిపాజిట్లన్నింటినీ ఒకే బ్యాంకులో వేయడం వల్ల విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు సామాన్య డిపాజిటర్లే తీవ్ర కష్టనష్టాలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న డిపాజిట్ బీమా పరిమితిని కనీసం రూ.10 లక్షలకు పెంచాల్సిన అవసరం ఉంది. వాస్తవానికి డిపాజిట్ బీమా సంస్థ 63 ఏళ్ల క్రితమే స్థాపించినా మారుతున్న ఆర్థిక పరిస్థితులు, అవసరాలకు అనుగుణంగా బీమా పరిమితిని పెంచలేదు. ఇక అంతర్జాతీయ ప్రమాణాలతో పోల్చి చూస్తే మన దేశంలో బ్యాంకు డిపాజిట్లపై బీమా పరిమితి అతి తక్కువగా ఉంది. ఉదాహరణకు ప్రపంచానికే తొలిసారిగా డిపాజిట్ బీమాను పరిచయం చేసిన అమెరికాలో బీమా పరిమితి 2.5 లక్షల డాలర్లు. ఫ్రాన్స్, జర్మనీలతో పాటు ఇతర ఐరోపా దేశాలలో (ఒకటి రెండు మినహా) లక్ష యూరోలు. యూకేలో 85 వేల పౌండ్లు ఉండగా, బ్రెజిల్‌లో 2.5 లక్షల రియాల్‌లు, కెనడాలో లక్ష డాలర్లు, దక్షిణాఫ్రికాలో లక్ష రాండ్లు, జపాన్‌లో కోటి యెన్‌లుగా ఉంది. బ్యాంకు డిపాజిట్లపై బీమా సౌకర్యాన్ని కల్పించడంలో ఇండియా అంతర్జాతీయ ప్రమాణాలకు దరిదాపుల్లో లేకపోవడం గమనార్హం.

మెలకువలు పాటిస్తే మేలు

బ్యాంకుల్లో ముఖ్యంగా సహకార బ్యాంకుల్లో డిపాజిట్లు వేసే ముందు డిపాజిటర్లు కొన్ని మెలకువలను పాటించడం అవసరం. బీమా సౌకర్యాన్ని సాధ్యమైనన్ని ఖాతాలకు వర్తింపజేసే విధంగా, గరిష్ఠ ప్రయోజనాన్ని పొందేలా ప్రణాళికాబద్ధంగా డిపాజిట్లు పెట్టడం వల్ల నష్టభయం లేకుండా ఒడ్డున పడొచ్చు. పొదుపు ఖాతాలను కనీసం రెండు వేర్వేరు బ్యాంకుల్లో నిర్వహించడం ఉత్తమం. ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఒక్కో బ్యాంకులో బీమా పరిమితి మొత్తానికి మించకుండా వేర్వేరు బ్యాంకుల్లో వేయాలి. ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఏకమొత్తంలో కాకుండా వాటిని విభజించి బీమా పరిమితికి లోబడి వేర్వేరు డిపాజిట్లుగా వేయాలి. అదేవిధంగా ఒకే వ్యక్తి పేరుమీద కాకుండా ఇతర కుటుంబ సభ్యుల పేర్లమీద డిపాజిట్లు ఉండటం శ్రేయస్కరం. పొదుపు ఖాతాలు, ఫిక్స్‌డ్, రికరింగ్ డిపాజిట్లను వ్యక్తిగతంగా ఒకటి, ఉమ్మడిగా వేరొకటి నిర్వహించడం ప్రయోజనకరం. అలా చేయడం వల్ల డిపాజిట్ బీమా ఆ రెండు ఖాతాలకు అందుతుంది.

# డీలిమిటేషన్‌తో దక్షిణాదికి మొండిచేయి



న్యూఢిల్లీ,ఉత్తరాన బిజెపి ఎత్తుగడలు నెగ్గినాయి. దేశంలో కొన్ని లౌకిక పార్టీలు చీకటి లోకంలో మగ్గినాయి అన్న గజ్జెల మల్లారెడ్డి మాటలు మళ్ళీ గుర్తొస్తున్నాయి. తాము చేసే ప్రతీ పనిలో ఏదో ఒక మెలిక పెట్టడం బిజెపికి అలవాటే. ఆ మెలిక కూడా మామూలుగా ఉండదు, దాని ప్రభావం చాలా పెద్దగానే ఉంటుంది. తనకు మాత్రమే ప్రయోజనం చేకూరి, ఇతరులు ఇరుకున పడేసేలా బిజెపి చక్కటి వ్యూహంతో ఇరుకున పెడుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కూడా అదే పని చేసింది. ఆ బిల్లు లోక్‌సభ, రాజ్యసభలో ఆమోదం పొందింది కానీ అది అమలు అవ్వాలంటే మాత్రం కొన్ని మెలికలు ఉన్నాయి. అది జనాభా గణన, డీలిమిటేషన్. ఈ రెండింటిలో జనాభా గణన అంశాన్ని పక్కనపెడితే డీలిమిటేషన్ ప్రక్రియ మాత్రం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. పార్లమెంటరీ లేదా అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను పునర్నిర్మించే ప్రక్రియనే డీలిమిటేషన్ అంటారు. జనాభా ప్రాతిపదికన ప్రజాప్రతినిధులు ఉండేలా సీట్లు కేటాయించాలన్న ఆలోచనతో ఈ డీలిమిటేషన్‌ని తెరమీదకు తీసుకొచ్చారు. అంటే పార్లమెంట్ లేదా రాష్ట్ర శాసనసభలో, ప్రతి ప్రతినిధి సభలో సమాన సంఖ్య లో జనాభాకు ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుంది. అయితే ఈ డీలిమిటేషన్ ప్రక్రియని అమలు చేయాలంటే ముందుగా రాజ్యాంగం ప్రకారం జనాభా గణన చేయాల్సి ఉంటుంది. నిజానికి 2021లో జనాభా గణన జరగాల్సి ఉంది. కానీ అప్పుడు కొవిడ్ మహమ్మారి కారణంగా అది జరగలేదు. మరో విషయం ఏమిటంటే మోడీ ప్రభుత్వం ఇంతవరకూ జనాభా గణన ప్రారంభించలేదు. ఉత్తర భారతంతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా రేటు చాలా తక్కువ. ఉత్తరాదిన జనాభా గణనీయంగా పెరిగిపోతుంటే దక్షిణాదిలో మాత్రం జనాభా నియంత్రణపై కేంద్రం నిబంధనల్ని పాటిస్తున్నారు. అందుకే జనాభా పెరుగుదల దక్షిణాది రాష్ట్రాల్లో ఒక క్రమంలో ఉంది. మొత్తంగా చెప్పాలంటే దక్షిణాది కన్నా ఉత్తరాది జనాభా ఎక్కువ. ఇలాంటప్పుడు డీలిమిటేషన్ ప్రక్రియ అనేది ఉత్తరాది రాష్ట్రాలకే ప్రయోజనం చేకూరుస్తుంది. జనాభా ప్రాతిపదికన సీట్లు ఉండాలన్నది నియమం కాబట్టి ఉత్తరాదిన జనాభా ఎక్కువగా ఉండటంతో అక్కడ సీట్లు పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కానీ దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తక్కువగా ఉండటంతో, ఉన్న సీట్లలో కోతపడే ప్రమాదం ఉంది. రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కింపు తర్వాత కేంద్రం ఖచ్చితంగా చేయాల్సిన పనుల్లో నియోజకవర్గాల పునర్విభజన ఒకటి. జనాభా ప్రాతిపదికన దేశవ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నియోజకవర్గాలను విభజించి, సరిహద్దులు గుర్తిస్తారు. అలాగే ఏయే నియోజకవర్గాలకు ఎస్‌సి, ఎస్‌టి ప్రాతినిధ్యం అవసరం ఉందనే లెక్కలు కూడా తేలుస్తారు. పార్లమెంట్ చట్టం ప్రకారం కేంద్రం ఒక డీలిమిటేషన్ కమిషన్‌ని ఏర్పాటు చేస్తుంది. సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి ఈ కమిటీకి చైర్మన్‌గా ఉంటారు. కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌తో పాటు అన్ని రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్స్ ఇందులో సభ్యులుగా ఉంటారు. 1952లో తొలి డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటైంది. 1951 జనాభా లెక్కల ప్రకారం 36 కోట్ల 10 లక్షల జనాభాకు 494 లోక్‌సభ స్థానాలను గుర్తించారు. 1963లో రెండో డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటైంది. 1961 జనాభా లెక్కల ప్రకారం 43 కోట్ల 90 లక్షల జనాభాకు లోక్‌సభ స్థానాల సంఖ్యను 522కు పెంచారు. అలాగే 1973లో 54 కోట్ల 80 లక్షల జనాభాకు గాను ఆ సంఖ్యను 543 కు పెంచారు. ఆ తరువాత 2002 కూడా మరోసారి నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. 2001 జనాభా లెక్కల ప్రాతిపదికన కాకుండా 1973 నాటి జనాభా లెక్కల ప్రకారమే లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచకుండా, తగ్గించకుండా 543 స్థానాలనే కొనసాగించారు. అంతేకాదు మరో 25 ఏళ్ల వరకు అంటే 2026 వరకు డీలిమిటేషన్ ప్రక్రియను చేయరాదని 84వ సవరణ ద్వారా పార్లమెంట్‌లో ఒక చట్టం చేశారు.

దక్షిణాదిలో జరిగిందేమిటి?

1952లో అప్పటి భారత ప్రభుత్వం జనాభా పెరుగుదలను అదుపులో పెట్టడం కోసం ఫ్యామిలీ ప్లానింగ్ ప్రోగ్రాంను తెరపైకి తీసుకొచ్చింది. 1976 తర్వాత ఈ కార్యక్రమం ఉధృతంగా కొనసాగింది. కేంద్రం ఆదేశాల ప్రకారమే దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను అమలు చేయడంలో చాలా చురుకుగా వ్యవహరించాయి. జనాభా పెరగకుండా చూసుకోవడంలో విజయం సాధించాయి. దీంతో ఉత్తరాది రాష్ట్రాల జనాభాతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల జనాభా పెరుగుదల చాలా వరకు తగ్గింది. కానీ దక్షిణాది రాష్ట్రాలు సాధించిన ఈ విజయమే ఇప్పుడు తమ పాలిట శాపమైంది. ఎందుకంటే జనాభా ప్రాతిపదికనే నియోజకవర్గాల పునర్విభజన జరగనుండటంతో ఎక్కువ జనాభా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ లోక్‌సభ స్థానాలు పెరుగుతాయి. తక్కువ జనాభా ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు లోక్ సభ స్థానాల సంఖ్య తగ్గుతుంది. ఇది కేవలం లోక్‌సభలోనే కాదు రాజ్యసభలో రాష్ట్రాలకు కేటాయించే రాజ్యసభ సభ్యుల సంఖ్యపై కూడా అంతే ప్రభావం చూపిస్తుంది. దీంతో భవిష్యత్‌లో పార్లమెంట్‌లో అన్ని రకాలుగా తమ రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిపోతుంది. దీని వల్ల పార్లమెంట్‌లో తమ డిమాండ్లను వినిపించే అవకాశాలు, హక్కులతో పాటు కేంద్రం ఇచ్చే నిధులను కూడా కోల్పోతుంది. ప్రస్తుతం లోక్‌సభలో మొత్తం 543 స్థానాలు ఉ

# పక్కా ఓటర్ కార్డుకు అడుగు పడాలి

న్యూఢిల్లీ, ఏటా ఓటరు దినోత్సవం జరుపుకుంటున్నా.. ఓటు విషయంలో పక్కా ప్రణాళికలు అమలు కావడం లేదు. ఆధార్, పాన్‌కార్డు పక్కాగా ఉంటున్నా...ఓటరు కార్డును నేటికీ పక్కాగా రూపొందించుకోవడం లేదు. తాజాగా వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఆధార్‌తో ఓటును అనుసంధానం చేస్తామని ఎన్నికల సంఘం ప్రకటించింది. నిజానికి ఈ పని ఎప్పుడో చేయాలి. ఓటు అన్నది ప్రజాస్వామ్య ప్రక్రియలో ఎంతో విలువైనది. దీనిపై నిర్లక్ష్యం తగదు. ఓటర్ల నమోదు నుంచి దొంగ ఓట్ల వరకు ..ఎక్కడ లోపం ఉందో ఎన్నికల సంఘం ఆలోచించడం లేదు. ఎన్ని ప్రకటనలు గుప్పించినా నేటికీ పక్కాగా ఓటు నమోదు కార్యక్రమాలు జరగడం లేదు. ఓటును ఆధార్‌కు అనుసంధానం చేయాలన్న సంకల్పం నెరవేరడం లేదు. అలాగే పర్మినెంట్ ఓటర్ ఐడి కార్డు నంబర్ ఉంటే తప్ప దొంగ ఓట్లకు స్వస్తి చెప్పలేము. ఓట్లను తొలగించారన్న ఆందోళనలూ తప్పుతాయి. ఈ రెండు అంశాలను ప్రజలు, మేధావులు విస్తృతంగా చర్చించాలి. ఇకపోతే తమ ఓటు పదిలం అన్న భరోసా ప్రజల్లో రావడం లేదు. ఎన్నికల సంఘం ఈ మేరకు అనేక కార్యక్రమాలతో ప్రజల్లో ఓటు చైతన్యానికి కృషి చేయాలి. అయితే సంస్థాగతంగా ఉన్న లోటుపాట్లపై మాత్రం కేంద్ర ఎన్నికల సంఘం దృష్టి సారించడం లేదు. ఓటర్ల నమోదు మొదలుకుని దొంగ ఓట్ల వరకు అనేక అనర్థాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఓటు వేసేందుకు వెళ్లే వరకు ఓటు ఉంటుందో లేదో తెలియడం లేదు. ఆధార్ నమోదు చేసుకున్నట్లుగానే పర్మినెంట్ నంబర్ ఉండాలి. పాన్ కార్డు నమోదయితే పర్మినెంట్ నంబర్ ఉంటుంది. ఓటుకు పర్మినెంట్ నంబర్ రావాల్సి ఉన్నా ఎందుకనో ప్రభుత్వం లేదా కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవడం లేదు. ఓటుకు ఆధార్ అనుసంధానం చేయడం ద్వారా ఓటును కూడా పర్మినెంట్ చేయాలి. ఇదే సందర్భంలో ఓటుకు కూడా ఆధార్ లాగా పర్మినెంట్ నంబర్ కూడా కేటాయిస్తే మరీ మంచిది. అప్పుడు బోగస్ అన్నదానికి చెక్ పెట్టగలం. ఎన్నికల సంస్కరణలను ఆషామాషీగా కాకుండా పక్కాగా అమలు చేస్తేనే మంచిది. ఓటుకు కూడా ఆధార్ లాగా పర్మినెంట్ నంబర్ ఉంటే ఇలాంటి తొలగింపు అవకాశాలు ఉండవు. ఎలాంటి లోటుపాట్లు లేని ఓటరు నమోదుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఎన్నికల సంఘం గుర్తించడం లేదు. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ వ్యవస్థగా ఉన్న ఎన్నికల సంఘం ఈ మధ్య అనేక వివాదాల్లో చిక్కుకుంటోంది. విపరీతమైన అధికారాలు కలిగి ఉన్నా సమర్థత ప్రదర్శించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలు ప్రాణప్రదమైనవి. ఓటర్ల జాబితాలు ఎంత స్వచ్ఛంగా, దోషరహితంగా ఉంటే ఎన్నికలు అంత సవ్యంగా జరుగుతాయి. కానీ ఇప్పుడదే వివాదంగా మారింది. ఓటర్ల నమోదు, తొలగింపు ఓ ప్రహసనంగా మారంది. పక్కా కార్యాచరణ జరగడం లేదు. శేషన్ లాగా బూజు దులిపి హంటర్ చేతబట్టిన వారు తరవాతి కాలంలో రాలేదు. ఓటర్ల నమోదు, తొలగింపు, నిర్వహణ అంతా వివాదాల్లో నడుస్తోంది. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్ప క్షపాతంగా నిర్వహించడం ఈ సంస్థ నైతిక బాధ్యత. ఓటర్ల జాబితాలలో అనేక అవక తవకులు బయటపడుతున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల కమిషన్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి పైనా, రాష్ట్రప్రభుత్వ సిబ్బంది పైనా ఆధారపడి చర్యలు తీసుకోవలసి ఉంటుంది. రాష్ట్ర అధికారులు సహజంగానే అధికారపార్టీకి విధేయంగా ఉంటారు. అటువంటప్పుడు అధికారపార్టీ బుద్ధిపూర్వకంగా రకరకాల ఎన్నికల అక్రమాలకు ఒడిగట్టితే వాటిని ఎన్నికల కమిషన్ ఏవిధంగా నివారించగలదనే సందేహం కలుగుతోంది. ఏటా జాతీయ ఓటరు దినోత్సవం జరుపుకుంటున్న వేళ ఓటర్ల సవరణపై కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇప్పటి వరకు వచ్చిన ఆరోపణలను గమనించి సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. ఓటర్ల తొలగింపు ఇప్పుడు పెద్ద సమస్యగా పరిణమించింది. దీనిని ఏ విధంగా చక్కదిద్దుతారో తెలియడం లేదు. ఓటరు ఐడి కార్డు పట్టుకుని వెళితే జాబితాలో పేర్లు ఉండడం లేదు. దీనికి పక్కా విధానం అమలు కావాల్సి ఉంది. దొంగ ఓట్ల విషయంలో కూడా ఇసి సరైన చర్యలు తీసుకోవడం లేదు. ఓట్ల నమోదులో




కొన్ని రాజకీయ పక్షాలు అదే పనిమీద ఉంటాయి. అధికార పార్టీ నేతలు బోగస్ ఓట్లను చేర్పించేందుకు ప్రత్యేక కార్యక్ర మాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు అన్నచోట్లా వున్నాయి. సర్వేల పేరిట జరుగుతున్న తతంగం కూడా అధికార పార్టీ నేతల పర్యవేక్షణలోనే సాగుతోందని ప్రతిపక్షాలు అంటున్నాయి. రెవెన్యూ అధికారులు ఎటువంటి విచారణ లేకుండానే బోగస్ ఓటర్లను నమోదు చేసుకుంటున్నారంటూ ఆరోపణలు వస్తున్నాయి. దొంగ ఓట్లు ఫలానా ప్రాంతంలో ఉన్నాయనీ, దర్యాప్తు జరిపించి నిజం నిగ్గు తేల్చాలనీ ఎన్నికల ప్రధానాధికారి జిల్లా ఎన్నికల అధికారిని ఆదేశిస్తే చక్కదిద్దు తారన్న భరోసా లేదు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. అప్పుడే ఇసి సక్రమంగా ముందుకు వెళ్లగలదు. అధికారుల పరిశీలనలో దొంగ ఓట్లు నమోదైనట్టు రుజువైతే తప్ప చర్యలకు ఉపక్రమించడం లేదు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా నామినేషన్ వేయడానికి గడువు ముగిసే క్షణం వరకూ కొత్త ఓట్లను చేర్చుకునే పక్రియ కొనసాగుతోంది. ఇకపోతే రాజకీయ పార్టీల ప్రమేయంతో ఓట్ల తొలగింపు జరుగుతోందన్న వాదన ఉంది. దీనిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. దొంగ ఓట్లను తొలగించాలనే పట్టుదల కేంద్ర ఎన్నికల కమిషన్‌కు నిజంగా ఉంటే అందుకోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. అంకిత భావంతో పనిచేసే సిబ్బందిని తగినంతగా సమకూర్చాలని రాష్ట్రపతిని అభ్యర్థించాలి. నామినేషన్ల గడువు ముగియడానికి ముందు ఉన్న ఓట్లకు పదిహేను లేదా ఇరవై శాతం కొత్త ఓట్లు నమోదు చేస్తున్నారు. నామినేషన్లు ముగిసిన తర్వాత దొంగ ఓట్లను గుర్తించి, తొలగించడానికి తగిన సమయం ఉండటం లేదు. అక్రమాలు జరిగినట్టు తెలుసుకొని ఎన్నికల పక్రియ ముగిసిన తర్వాత అధికారులపైన ఎటువంటి చర్య తీసుకున్నా లాభం ఉండదు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్లకు మంచి పేరు ఉన్నప్పటికీ ఎన్నికలలో ధన ప్రభావం విపరీతంగా పెరిగింది. అక్రమాలకు అంతులేకుండా పోతున్నది. అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడం యథావిధిగా జరుగుతోంది. గతానుభవాను దృష్టిలో పెట్టుకుని పక్కాగా ఓటరు నమోదు కార్యక్రమం ఉండాలి. అవసరమైతే సాంకేతి కతను మరింతగా ఉపయోగించు కోవాలి. ఎన్నికలలో అవకతవకలకు పాల్పడిన అధికారులు ఎంతవారైనా వారిపైన చర్యలు తప్పవన్న హెచ్చరికలు కఠినంగా అమలు కావాలి. అప్పుడే భయం ఏర్పడుతుంది. అందుకు ఎన్నికల సంఘం ముందుకు వస్తుందా అన్నది చూడాలి. ఆధార్‌తో ఓటర్ ఐడీ అనుసంధానం ద్వారా దాన్ని పరిష్కరించడానికి అవకాశం ఏర్పడు తుంది. అయితే ఆధార్ కార్డు లాగానే ఓటరు ఐడికి కూడా పర్మినెంట్ నంబర్ ఉంటే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల ఓటును కోల్పోవడం లేదా..బోగస్‌ను నివారించవచ్చని అంటున్నారు. ఆధార కార్డు మాదరిగా ఓటర్ ఐడికి నంబర్ ఉంటే మంచిదని అంటున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా.. ఓటు పరమపవిత్రంగా ఉండేలా...ఒకరి ఓటు మరొకరు వేయకుండా..ఓటును అకారణంగా తొలగించకుండా కూడా గట్టి చర్యలు తీసుకోవాలి. ఓటరు దినోత్సవం జరుపుకుంటున్న వేళ కఠిన సంస్కరణలతో ఎన్నికల సంఘం ముందుకు సాగాల్సి ఉంది.

# చిరంజీవికి యూకె పార్లమెంట్ సన్మానం

హైదరాబాద్,ప్రముఖ నటుడు చిరంజీవిని హౌస్ ఆఫ్ కామన్స్ యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేశారు. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ చిరంజీవికి ఈ గౌరవం దక్కింది. యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందు మిశ్రా ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. పార్లమెంట్ సభ్యులు సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మాన్ తదితరులు పాల్గొన్నారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు వైరల్ అవుతున్నాయి. గతేడాది.. చిరంజీవికి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు, ఏయన్నార్ జాతీయ పురస్కారం, ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా)- 'అవుట్ స్టాండింగ్ అఛీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' గౌరవం దక్కిన సంగతి తెలిసిందే. 156 సినిమాలు, 537 పాటలు, 24 వేల స్టెప్పులతో ప్రేక్షకులను విశేషంగా అలరించినందుకు ఆయన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు శత వసంతాల వేడుకల్లో భాగంగా ఆ అవార్డును స్వీకరించారు. గతేడాదే.. దేశంలో రెండో అత్యున్నతమైన పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించిన విషయం తెలిసిందే. సినీ, సేవా రంగాల్లో విశేష కృషి చేసిన చిరంజీవికి జీవిత సాఫల్య పురస్కారం అందించింది. చిరుకు ఈ పురస్కారం రావడంపై పవన్‌కల్యాణ్ ఆనందం వ్యక్తంచేశారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు గర్వంగా ఉందన్నారు. ఈ పురస్కారం చిరంజీవి కీర్తిని మరింత పెంచిందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. సాధారణ మధ్యతరగతి ఎక్సైజ్ జ్ కానిస్టేబుల్ కుమారుడిగా జీవితం మొదలుపెట్టి.. స్వశక్తితో, కళామతల్లి దీవెనలతో మెగాస్టార్‌గా ఎదిగారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అభిమానులను అలరిస్తున్నారు. ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు ఎప్పుడూ గర్వంగా ఉంది. ఆయన్ని అన్నయ్యగా కంటే తండ్రి సమానుడిగా భావిస్తాను. నేను జీవితంలో ఏం చేయాలో తెలియక, అయోమయం లో ఉన్న పరిస్థితుల్లో నాకు మార్గం చూపించిన వ్యక్తి మా అన్నయ్య. నా జీవితానికి హీరో చిరంజీవి. తన సేవాగుణంతో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. తాను ఎదగడమే కాకుండా తన కుటుంబంతో పాటు మరెంతోమంది ఎదుగుదలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సాయం చేశారు ప్రతిభ ఉంటే ఎవరైనా ఏ రంగంలోనైనా రాణించవచ్చు అనడానికి ఉదాహరణగా నిలిచారు. చిరంజీవి సమాజానికి అందించిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారం కూడా అందించింది. తనకు యూకే పార్లమెంట్ జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించిన వార్త నాకెంతో సంతోషాన్ని కలిగించింది. ఈసందర్భంగా చిరంజీవికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకొని మా అందరికీ మార్గదర్శిగా ఉండాలని కోరుకుంటు-న్నాను. ఆ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందుమిశ్రాకు ప్రత్యేక ధన్యవాదాలు' అని పవన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు కాల్పుల మోత

రాయపూర్,ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం మరోసారి కాల్పులతో దద్దరిల్లుతోంది. గురువారం బీజాపూర్-దంతెవాడ సరిహద్దులో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో పలువురు మావోయిస్టులు మృతి చెందారని సమాచారం. బీజాపూర్ - దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న దట్టమైన అడవుల్లో భద్రతా బలగాలు నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌ను ప్రారంభించాయి. ఇందులో భాగంగా జిల్లాల నుంచి సంయుక్త బలగాలు అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లినట్లు- పోలీసులు వర్గాలు తెలిపాయి. బీజాపూర్ జిల్లాలోని గంగలూరు ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నారని సమాచారం అందడంతో బలగాలను పంపినట్లు- ఎస్పీ జితేంద్రయాదవ్ వెల్లడించారు. ఇప్పటికీ కాల్పులు కొనసాగుతున్నాయని, భద్రతా సిబ్బంది వచ్చిన తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. మరోవైపు నారాయణపూర్ జిల్లాలో ఐఈడీ పేలడంతో సిబ్బందిలో ఒకరు గాయపడ్డారు.

# అధికారుల మల్లగుల్లాలు..

హైదరాబాద్,నేనంటే నేను.. నేను చెప్పిందే జరగాలి.. ఇదీ ఎంపీ, ఎమ్మెల్యే మధ్య జరుగుతున్న రచ్చ. నవోదయ స్కూల్ ఇష్యూ.. ఇద్దరి మధ్య చిచ్చు రాజేసింది. కేంద్రం మంజూరు చేసింది కాబట్టి తాను చెప్పిన చోటే ఏర్పాటు చేయాలని ఎంపీ.. లేదు లేదు తాను చెప్పిన చోట నిర్మిస్తేనే బెటర్ అంటూ ఎమ్మెల్యే.. ఎవరికి వారు తగ్గేదే అంటున్నారు. దీంతో ఏం చేయాలో తెలియక.. ఎక్కడ స్కూల్ పెట్టాలో అర్థం కాక అధికారులు దిక్కులు చూస్తున్నారట. ఎంపీ, ఎమ్మెల్యే మధ్య వార్.. తెలంగాణలో కొత్త రాజకీయ రచ్చకు కారణం అవుతోంది. ఈ పంచాయితీ ఏంటి.. ఎక్కడ జరుగుతోంది. నిజామాబాద్ జిల్లాలకు నవోదయ విద్యాలయాన్ని కేంద్రం మంజూరు చేసింది. ఐతే దాన్ని ఎక్కడ ఏర్పాటు చేయాలనే విషయంపై.. రాజకీయ రాద్ధాంతం మొదలైంది. కేంద్రం మంజూరు చేసిన స్కూల్ కావడంతోతాను సూచించిన ప్రాంతంలో ప్రారంభించాలని ఎంపీ అరవింద్ పట్టుపడుతున్నారు. జక్రాన్‌పల్లి మండలం కలిగోట్‌లో స్కూల్ ఏర్పాటు చేయాలని.. కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు. ఢిల్లీ నుంచి వచ్చిన అధికారుల బృందం.. కలిగోట్‌లో ఆ స్థలాన్ని పరిశీలించింది. ఈ ప్రాంతం.. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం కిందకు వస్తుంది. ఇక్కడ నవోదయ స్కూల్ ఏర్పాటు దాదాపుగా ఖాయమని అనుకుంటున్న టైమ్‌లో.. సీన్‌లోకి ఎంట్రీ ఇచ్చారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి. అరవింద్ సూచించిన స్థలంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఇద్దరి మధ్య పొలిటికల్ ఫైట్ షురూ అయింది. కలిగోట్‌లో స్కూల్ ఏర్పాటు చేయాలని ఎంపీ అరవింద్ పట్టుపడుతుంటే.. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాత్రం ఆచన్‌పల్లిలోని నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ స్థలంలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపారు. ఇద్దరి మధ్య యుద్ధంతో.. అసలు స్కూల్ ఎక్కడ ఏర్పాటు చేయాలో తెలియక అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారట. అటు ఎంపి మాట కాదనలేక ఇటు ఎమ్మెల్యే మాటకు సమాధానం చెప్పలేక నలిగిపోతున్నారట పాపం ! ఐతే స్కూల్ వ్యవహారం.. పొలిటికల్ వార్‌కు కారణం అవుతోంది.

బీజేపీ, కాంగ్రెస్ మధ్య రాజకీయ రచ్చ

నవోదయ స్కూల్‌ను బోధన్ తరలించుకుపోయే ప్లాన్‌లో సుదర్శన్ రెడ్డి ఉన్నారంటూ అరవింద్ టార్గెట్ చేస్తున్నారు. ఇక బీజేపీ శ్రేణులు ఓ అడుగు ముందుకేసి.. సుదర్శన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. దీంతో వివాదం కాస్త.. బీజేపీ, కాంగ్రెస్ మధ్య రాజకీయ రచ్చకు దారి తీసింది. అసలు నిజాం షుగర్స్ భూముల్లో నవోదయ స్కూల్ ఏర్పాటు సాధ్యం కాదని.. మంత్రి పదవి కోసం పిల్లల భవిష్యత్‌తో ఆడుకోవద్దు అంటూ సుదర్శన్ రెడ్డి టార్గెట్‌గా ఎంపీ అరవింద్ విమర్శలు సంధిస్తున్నారు. దీంతో రాజకీయం మరింత రగులుతోంది.

# కొత్త టెన్షన్?

విజయవాడ:మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ, శాసన మండలిలో వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ పక్క చూపులు చూస్తున్నారా? వైసీపీలో ఉంటే రాజకీయ భవిష్యత్ ఉండదని భయపడుతున్నారా? ఒక్కడిగా కాకుండా ఒక టీమ్ గా పార్టీని వీడాలని ప్రణాళికలు రచిస్తున్నారా? ఇలాంటి రాజకీయవర్గాల నుంచే కాదు వైసీపీ వర్గాల నుంచి కూడా ఔననే సమాధానమే వస్తున్నది. బొత్స పార్టీ మార్పు గురించి ఇప్పుడే కాదు గతంలోనూ వార్తలు వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం తరువాత బొత్స సత్యనారాయణ కొద్ది కాలం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. ఈ క్రమంలో ఆయన అడుగులు జనసేన వైపు పడుతున్నాయన్న ప్రచారం ఓ రేంజ్ లో చేరింది. సరిగ్గా ఆ ప్రచారం జోరుగా ఉన్న సమయంలోనే ఎమ్మెల్సీ ఎన్నికలు రావడంతో జగన్ మోహన్ రెడ్డి వ్యూహాత్మకంగా ఉమ్మడి విశాఖపట్టణం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణను రంగంలోకి దించారు. తెలుగుదేశం కూటమి నుంచి ఎవరూ పోటీ చేయకపోవడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం అయిపోయింది. ఆ సమయంలో విజయనగరం జిల్లాకు చెందిన వ్యక్తికి విశాఖపట్టణం నుంచి ఎమ్మెల్సీ ఇవ్వడంపై వైసీపీలో కొందరు నేతలు అసంతృప్తి వ్యక్తం చేసినా జగన్ ఖాతరు చేయలేదు. బొత్స పార్టీ మారకుండా ఆపడానికి ఆయనను ఎమ్మెల్సీ చేయడమే మార్గమని జగన్ భావించారు. ఎమ్మెల్సీగా ఎన్నికయిన తరువాత బొత్స సత్యనారాయణ వైసీపీలో కీలకంగా మారారు. మండలిలో విపక్ష నేతగా కూటమి ప్రభుత్వ నిర్ణయాలపై మంత్రులను నిలదీస్తున్నారు. వైసీపీ తరపున గెలిచిన 11 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి గైర్హాజరు కావడంతో, మండలిలో విపక్ష నేతగా వైసీపీ వాయిస్ ను బొత్స బలంగా వినిపిస్తూ వస్తున్నారు. తాను ఒక్కడిగా కాకుండా సభలో వైసీపీ సభ్యులందరికీ మాట్లాడే అవకాశం ఇస్తూ ప్రోత్సహిస్తున్నారు. దీంతో జగన్ కంటే బొత్స బెటర్ అన్న అభిప్రాయం వైసీపీ ఎమ్మెల్సీలలో ఏర్పడిందని పార్టీ వర్గాలే అంటున్నాయి. అయితే వైసీపీలో అంతర్గతంగా జరుగు తున్న పరిణామాలతో బొత్స ఒకింత అసంతృప్తితో ఉన్నారనీ, జగన్ మోహన్ రెడ్డి తీసుకుంటున్న పలు నిర్ణయాలను ఆయన పార్టీ వర్గాల వద్ద నిర్మొహమాటంగా తప్పుపడుతున్నారనీ అంటున్నారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ప్రశ్నించాలని తద్వారా ప్రజల్లోకి మంచి మెస్సేజ్ వెళ్తుందని, అసెంబ్లీకి వెళ్లకుండా ఉండటం ద్వారా ప్రజా సమస్యల్ని వైసీపీ పట్టడంలేదన్న భావన కలుగు తుందని బొత్స జనగ్ కు చెప్పారనీ, అసెంబ్లీకి హాజరు కావాలని సూచించారనీ, అయితే జగన్ ఆ సూచనను పట్టించుకోకపోవడంపై బొత్స అసంతృప్తితో ఉన్నారనీ పార్టీ వర్గాలలో చర్చ జరుగుతోంది. ఇక్కడే బొత్స తన అసంతృప్తిని బహిర్గతం చేయకుండా చాపకింద నీరులా తన ప్రయత్నాలు తాను చేసుకుంటున్నారని పార్టీ వర్గాలలో చర్చ జరుగుతోంది.సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న బొత్స సత్యనారాయణకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలతోనూ సత్సంబంధాలు ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ రాజశేఖరరెడ్డి కేబినెట్ లో మంత్రిగా కొనసాగిన బొత్స.. అప్పట్లో రాష్ట్ర రాజకీయాల్లో కీలక భూమిక

# లోకేష్ చర్యల వెనుక రీజన్ ఇదేనా.!

హైదరాబాద్,ఓపెన్‌గా కొన్ని విషయాలు మాట్లాడుకుంటే, సినిమాల సంగతి పక్కన పెడితే జూనియర్ ఎన్టీఆర్ టీడీపీలో ఎందుకు యాక్టివ్‌గా లేరు. ఆయనేమన్నా టీడీపీకి శత్రువా కాదే. కోస్తే పసుపు రక్తం. కట్టె కాలే వరకూ మా తాత స్థాపించిన టీడీపీతోనే ఉంటానన్నారు. 2009లో పార్టీ కోసం ఖాకీ చొక్కా వేసి ప్రచారం చేశారు. మరి అలాంటాయన 2014, 2019, 2024 ఎన్నికల్లో ఎక్కడికెళ్లి పోయారు. అదే టైంలో వైసీపీ వాళ్లు జూనియర్‌ను ఎందుకు ఓన్ చేసుకుంటున్నారు. కొడాలి నాని వైసీపీ కాబట్టి..వల్లభనేని వంశీ దోస్త్ కాబట్టా.. పోనీ టీడీపీ సీనియర్ నేతలు జూనియర్ ఎన్టీఆర్ గురించి తప్పుగా మాట్లాడే మాటలు ఎప్పుడైనా విన్నారా. జూనియర్ ఉన్నా లేకున్నా నష్టం లేదన్న మాటలు వచ్చాయా. లేదు.బుధవారం లోకేష్ చేసిన ఓ పని ఆయన మెచ్యూరిటీకి పొలిటికల్ ఐడియాలజీని చెబుతోందని అంటున్నారు విశ్లేషకులు. తెలిసో తెలియకో తన చుట్టూ ఉన్న కోటరీ ఆలోచనల్లో నుంచి బయటకు వచ్చేలా లోకేష్ మెచ్యూర్ గెస్చర్ ప్రొజెక్ట్ చేసిందా వీడియో.బుధవారం మల్లవల్లి మోడల్ ఇండస్ట్రియల్ పార్క్‌లో అశోక్ లేల్యాండ్ ప్లాంట్ ఓపెనింగ్ ఉంటే వెళ్లారు లోకేశ్. అక్కడికి వెళ్లేప్పుడు టీడీపీ అభిమానులు ఓ చిన్నపాటి ర్యాలీ లాంటిది నిర్వహించారు. జూనియర్‌కు ఎక్కువ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న ఆ ప్రాంతంలో నిర్వహించిన ర్యాలీలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు కూడా ఉన్నారు. వాళ్లంతా ఎన్టీఆర్ మీసం తిప్పుతున్నట్లుగా ఉండే జైఎన్టీఆర్ బ్యానర్లతో వచ్చేశారు. ఇలాంటి పరిస్థితిని చాలా నైస్‌గా డీల్ చేశారు లోకేశ్. ఆ ఎన్టీఆర్ ఫోటోను తనే తీసుకుని జై ఎన్టీఆర్ అంటూ ఫ్లెక్సీని ఎత్తి అభిమానులకు చూపించారు. ఇది అసలు ఊహించని ఫ్యాన్స్ ఒక్కసారిగా జై ఎన్టీఆర్, లోకేష్ అంటూ నినాదాలు చేశారు. చంద్రబాబు తర్వాత టీడీపీ బాధ్యతలు ఎన్టీఆరే తీసుకుంటారని తారక్ అభిమానులు ఎప్పటి నుంచో ఫిక్స్ అయ్యారు. కానీ లోకేష్ పొలిటికల్ ఎంట్రీతో వాళ్ల ఆశలకు గండి పడింది. అప్పటి నుంచి పార్టీలో చంద్రబాబు తర్వాత లోకేష్ పేరు మాత్రమే వినిపిస్తూ వచ్చింది. మరోవైపు ఎన్టీఆర్ కూడా 2009 తర్వాత రాజకీయల వైపు చూడలేదు. ఎన్టీఆర్ సైలెంట్‌గా ఉన్నప్పటికీ తరచూ ప్రత్యర్థులు మాత్రం టీడీపీపై రాళ్లు వేస్తూనే ఉన్నారు.2009 తర్వాత చాలా పరిణామాలు జరిగాయి. ఎప్పుడు కూడా ఎన్టీఆర్ వాటిపై స్పందించింది లేదు. గత ఐదేళ్లలో ఇంకా అనేక ఘటనలు జరిగినా ఎన్టీఆర్ రియాక్ట్ కాలేదు. కొడాలి నాని, వల్లభనేని వంశీ లాంటి తన సన్నిహితులు టీడీపీకి దూరమై వైసీపీలో చేరినప్పుడు కూడా మాట్లాడలేదు. చంద్రబాబు ఫ్యామిలీ మెంబర్స్‌పై విమర్శలు చేసినా, చంద్రబాబును జైల్లో పెట్టినా ఎన్టీఆర్ పట్టనట్టు ఉండిపోయారు. లోకేశ్ కోసమే ఎన్టీఆర్‌ను చంద్రబాబు తొక్కేశారు అందుకే ఈ మౌనం అని చాలా డిబేట్స్ నడిచాయి. కానీ ఎందుకిలా జరుగుతుందంటే మాత్రం ఎవ్వరి దగ్గరా ఆన్సర్ లేదు. ఇలాంటి హాట్ సిచ్చుయేషన్‌లో ఎన్టీఆర్ పోస్టర్‌ను లోకేష్ పైకి ఎత్తి ఎందుకు చూపించారు. దీనికో రీజన్ ఉంది అది మాట్లాడుకునే ముందు ఇంకో ఇన్సిడెంట్ గుర్తు చేసుకోవాల్సి ఉంటుంది. రీసెంట్‌గా జనసేన ఆవిర్భావ



సభ జరిగింది. కూటమిలో భాగంగా జనసేన అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన తొలి ఆవిర్భావ సభ అది. పదేళ్లపాటు అనుభవించిన కష్టాలు, అవమానాలు దాటుకుని ఓ పార్టీగా నిలబడటంతో పాటు 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న టీడీపీని కూడా నిలబెట్టామని ఆ సభలో పవన్ ప్రకటించారు. వేరే ఎవరైనా ఆ మాట అంటే అదేంటీ 40 ఏళ్ల పార్టీని 10ఏళ్లలో ఒక్కసారి కూడా గెలవని వాళ్లు ఫస్ట్ టైమ్ అధికారం అంటే ఏంటో చూస్తున్న పార్టీ నిలబెట్టిందా అని టీడీపీ ఆడేసుకునేది. కానీ ఆ మాట అన్నది స్వయానా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కావడంతో సైలెంట్ అయిపోయింది. ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండి సీఎం చంద్రబాబే 2029లో మీతో కలిసే అధికారంలోకి రావాలనుందని బాహాటంగా ప్రకటనలు చేసిన పవన్ 40 ఏళ్ల అనుభవం ఉన్న పార్టీని నిలబెట్టామనే మాటలకు టీడీపీ శ్రేణులు ఇబ్బంది పడ్డారు. కానీ చంద్రబాబు చాలా సైలెంట్‌గా ఉండాలని పార్టీ నాయకులకి ఆదేశాలు ఇచ్చారట. ఎవ్వరూ ఒక్క మాట కూడా అనలేదు. కానీ లోకేశ్ మాత్రం ఆ తర్వాత రోజు ప్రభుత్వం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొని పారిశుద్ధ్య కార్మికులతో ముచ్చటించారు. వాళ్లతో మాట్లాడుతూ టీ ఇప్పించారు. అలా టీ ఇచ్చే సందర్భంలో మా పవనన్న గాజు గ్లాసు లేదా పేపర్ కప్పుల్లో ఇస్తున్నావ్ అని ప్రశ్నించారు. అందరూ నవ్వుకున్నారు. మా అన్న గ్లాస్ ఉంటే ఎంత హీటైనా ఆపేస్తాడు అన్నారు లోకేశ్. పార్టీ అధినాయకుడి మాటను పాటిస్తూనే పవన్ మాటలను తను అస్సలు సీరియస్‌గా తీసుకోలేదని చెప్పటానికే అన్నట్టు లోకేశ్ చేసిన కామెంట్స్ వీడియో వైరల్ అయ్యింది. ఇక్కడ కూడా లోకేశ్ మెచ్యూర్డ్‌గా మాట్లాడటానికి రీజన్ ఒకటి ఉంది. ఎన్టీఆర్ బ్యానర్ ఇన్సిడెంట్...పవన్ కళ్యాణ్ టీ గ్లాస్ సన్నివేశాన్ని కలిపి చూస్తే శత్రువులు వద్దు అనే లోకేష్ ఐడియాలజీ అర్థం అవుతోందంటున్నాయి టీడీపీ వర్గాలు. ఇంట్లో వాళ్లైనా.. బయట వాళ్లైనా శత్రుత్వం వద్దు అని, అందరూ కావాలి, అందరి అభిప్రాయానికి గౌరవం ఇవ్వాలనే ఆలోచనతో ఉన్నట్టు తెలుస్తుంది. మంచి మైక్‌లో చెబుదాం, చెడు ఉంటే చెవిలో చెప్పుకుందాం అన్న మాటలు లోకేశ్ ఫాలో అవుతున్నారట. రెచ్చిపోవాల్సిన చోట కూడా సైలెంట్‌గా ఉంటున్నారు. మెచ్యూర్డ్‌గా బిహేవ్ చేస్తున్నారు. మే 28,29న కడపలో మహానాడు నిర్వహించాలని టీడీపీ ఆలోచన.

# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

గాజా,ఇజ్రాయెల్, హమాస్ ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడుల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తాజాగా టెల్‌అవీవ్ దళాలు మరోసారి వైమానిక దాడులతో విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో అనేకమంది మృతి చెందినట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం గాజాపై ఐడీఎఫ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో దాదాపు 70 మంది మృతి చెందినట్లు– స్థానిక అధికారులు తెలిపారు. ఇందులో ఓ మహిళతో సహా అనేక మంది చిన్నారులు ఉన్నట్లు– వెల్లడించారు. ఇక, ఇజ్రాయెల్ రక్షణమంత్రి కాట్జ్ గాజాకు తీవ్ర హెచ్చరికలు చేశారు. బందీలందరినీ తిరిగివ్వడానికి ఇదే చివరి అవకాశమని లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటు–ందని పేర్కొన్నారు. మరోవైపు.. నెట్జారిమ్ నడవాలో కొంత భూభాగాన్ని టెల్‌అవీవ్ స్వాధీనం చేసుకుంది. ఇక్కడినుంచి పాలస్తీనావాసుల కదలికలను నియంత్రించే వెసులుబాటు– దానికి దక్కింది. మంగళవారం గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. ఈ దాడుల్లో 400 మందికి పైగా మృతిచెందగా.. అనేకమంది గాయపడ్డారు. మృతుల్లో చిన్నారులు, మహిళలే ఎక్కువమంది ఉన్నారు. ఇజ్రాయెల్– హమాస్‌ల మధ్య తొలిదశ కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంలో మార్పులు చేయడానికి హమాస్ తిరస్కరించడంతోనే దాడులకు ఆదేశించానని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు. బందీలను విడుదల చేయడానికి హమాస్ పదేపదే నిరాకరిస్తోందని, యుద్ధ లక్ష్యాలను సాధించడానికి గాజాలోని హమాస్ స్థావరాలే లక్ష్యంగా ఐడీఎఫ్ దాడులు చేస్తోందని ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇజ్రాయెల్ ఇప్పటినుంచి హమాస్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటు–ందని తెలిపారు. ఈ దాడులను హమాస్ తీవ్రంగా ఖండించింది. టెల్‌అవీవ్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి బందీల ప్రాణాలను ప్రమాదంలో పడేసిందని పేర్కొంది. ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని మిలిటెంట్ సంస్థ హెచ్చరించింది.

# వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడంలో భాగస్వాములు కండి..

విజయవాడ,వేసవిలో గుక్కెడు చల్లటి త్రాగు నీరుని అందించే పుణ్య కార్యక్రమం ప్రతి ఒక్కరూ భాగస్వాములై ప్రజల దాహార్తి తీర్చేందుకు ముందుకు రావాలని చలసాని శిరీష్మ కుటుంభ్యుల సేవలను స్పూర్తిదాయకంగా తీసుకోవాలని దాతల సహకారంతో జిల్లా వ్యాప్తంగా చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు చల్లటి నీరు, మజ్జిగ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. చలసాని శిరీష్మ జ్ఞాపకార్థం కుటుంభ్యుల ఆధ్వర్యంలో స్థానిక రాఘవయ్య పార్కు సమీపంలో ఏర్పాటు చేసిన ఉచిత త్రాగునీరు ఆర్వో ప్లాంట్ మరియు వైద్య శిబిరాలను గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉన్నయాని వాతావారణ శాఖ అధికారులు సూచిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు దాహార్తిని తీర్చడంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమన్నారు. రాజధానికి కేంద్ర బిందువైన విజయవాడ నగరానికి నిత్యం అనేక ప్రాంతాల నుండి వేలాదిమంది ప్రజలు విచ్చేస్తారన్నారు. వేసవి ప్రజలకు గుక్కెడు చల్లటి త్రాగునీరు అందించడం మంచి పుణ్య కార్యక్రమం అవుతుందన్నారు. త్రాగునీరు అందించేందుకు పెద్దగా ఖర్చు చేయాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరూ వారి ఇల్లు లేదా వ్యాపార సంస్థ వద్ద మట్టి కుండలను, కూలింగ్ టిన్నులను ఏర్పాటు చేసుకుని దాహంతో ఉన్న వారికి చల్లటి నీరు మజ్జిగలను పంపిణీ చేయాలని ఇది ఎంతో పుణ్య కార్యక్రమం అని కలెక్టర్ తెలిపారు. వేసవి వేడిని దృష్టిలో పెట్టుకుని ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలు, ఆవాసా గ్రామలలో సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకాలు, రక్షిత నీటి సరఫరా పథకాలు, పంపింగ్ పథకాలు, చేతిపంపులు ఉన్నాయని వీటికి అవసరమైన మరమత్తులు చేసి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావడం ద్వారా ఇబ్బందులు అధిగమించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ ఆర్వో ప్లాంట్స్ ద్వారా ప్రజలకు త్రాగునీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. నీటి ఎద్దడి ఉన్న ఆవాసాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. ప్రజలకే కాదు పశుపక్ష్యాదులకూ కూడా తాగునీటికి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. బస్టాండ్లు, ఆసుపత్రులు, రహదారుల కూడళ్లు తదితర ప్రదేశాల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నామని ఇందుకు అవసరమైతే దాతల సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించామన్నారు. చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే దాతలకు జిల్లా యంత్రాంగం పక్షాన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రజలు ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో సిబ్బందికి అవగాహన కల్పించడంతో పాటు వడదెబ్బ బాధితులకు తక్షణ చికిత్స అందించేలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.ఏపిఎన్‌జివో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు అనేక చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలన్న జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు నగరంలోని రద్దీ ప్రాంతాలలో ఏపిఎన్‌జివో అసోసియేషన్ పక్ష్యాన చలివేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న శిరీష్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రధాన వ్యాపార కూడలి ప్రాతంలో రక్షిత మంచి నీటి పథకాన్ని ఏర్పాటు చేసి చల్లటి త్రాగునీటి మజ్జిగను పంపిణీ చేయడం ఆదర్శప్రాయంగా నిలుస్తుందన్నారు. చలసాని శిరీష్మ తండ్రి వాటర్ ప్లాంట్ నిర్వహకులు చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలలో శిరీష్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరును అందించాలనే లక్ష్యంతో రక్షిత మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేసి 24 గంటలు చల్లటి త్రాగునీటిని అందజేస్తున్నామన్నారు. నిరుపేదలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి అవసరమైన మందులను సరఫరా చేయడం జరిగిందన్నారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి, కమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో గిరిజనలకు అవసరమైన పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రారంభ కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణులు డా. రామ శేషయ్య, సామాజిక విశ్లేషకులు టి. లక్ష్మీనారా యణ, సామంతపూడి చైతన్య, ఎన్.నారాయణ, ఏపిఎన్‌జివో నాయకులు డి.సత్యనారా యణ రెడ్డి, పి. రమేష్, సివిఆర్ ప్రసాద్, నజీర్‌రుదీన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ కార్డ్ ఉన్నా వెళ్లిపోవాల్సిందే..! ట్రంప్ మాస్టర్ స్ట్రోక్...



అమెరికాలో గ్రీన్ కార్డ్ వచ్చిందంటే చాలు..జీవితంలో ఇక సాధించాల్సింది ఏదీ లేదు అనేంతగా ఆనందిస్తారు చాలా మంది. ఒక విధంగా అది నిజం కూడా.గ్రీన్ కార్డ్ అంటే అమెరికాలో పర్మినెంట్ రెసిడెంట్ అయినట్లే లెక్క. ఉద్యోగం ఉన్నా లేకపోయినా అమెరికాలో హాయిగా జీవించడానికి వీళ్లు అర్హులు. అయితే, ఇప్పుడు వీళ్లను కూడా కలవరానికి గురిచేస్తోంది ట్రంప్ ప్రభుత్వం. గ్రీన్ కార్డ్ హోల్డర్లను పరిశీలన పేరుతో కంగారు పెడుతున్నారు యూఎస్ అధికారులు. చిన్ని పొరపాట్లు ఉన్నా తరిమేస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారు. కొందరినైతే బలవంతంగా సంతకాలు చేయించుకుంటున్నారని సమాచారం. ఇంతకీ, అమెరికాలో ఏం జరుగుతోంది..? గ్రీన్ కార్డ్ హోల్డర్లు టార్గెట్‌గా ట్రంప్ ప్రభుత్వం ఎలాంటి చర్యలకు దిగుతోంది..గ్రీన్ కార్డ్ హోల్డర్లు సేఫేనా..?

### గ్రీన్ కార్డ్ హోల్డర్లే లక్ష్యంగా ట్రంప్ ప్రభుత్వం బెదిరింపులు

అమెరికాలో భారతీయులకు డొనాల్డ్ ట్రంప్ టెన్షన్ పట్టుకుంది. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' నినాదంతో భారీ మెజారిటీతో ట్రంప్ రెండోసారి దిగ్విజయం సాధించిన తర్వాత.. వలసదారుల్ని టార్గెట్ చేసింది ట్రంప్ ప్రభుత్వం. మొదటి స్టెప్‌లో.. అక్రమంగా అమెరికాలో ఉంటున్న విదేశీయుల్నీ వారి వారి దేశాలకు పంపించేస్తామనే పేరుతో.. సంకెళ్లు వేసి మరీ తరిమేశారు. ఇప్పుడు, ట్రంప్ ప్లాన్‌లో ఎవ్వరూ ఊహించని రెండో దశ ప్రారంభం అయినట్లుంది. అయితే, ఇది మరింత దారుణంగా అమెరికా చట్టాలను కూడా వ్యతిరేకించడం విశేషం. అమెరికాలో గ్రీన్ కార్డ్ హోల్డర్లే లక్ష్యంగా ట్రంప్ ప్రభుత్వం బెదిరింపులకు దిగుతున్నట్లు తెలుస్తోంది.

### భారతీయులుపై ఈ ప్రభావం అధికం

అమెరికాలో గ్రీన్ కార్డ్ వచ్చిందంటే అక్కడ శాస్వత నివాసానికి అనుమతి దక్కినట్లే..! అమెరికా పౌరులకున్న హక్కులే దాదాపు వీరికీ వర్తిస్తాయి. నిజానికి, అమెరికన్ డ్రీమ్‌లో గ్రీన్ కార్డ్ సాధించడమే తుది విజయమని అనుకుంటారు చాలా మంది వలసదారులు. అయితే, ఇప్పుడు ఆ కల మొత్తానికి ట్రంప్ ఎసరుపెడుతున్నారు. ట్రంప్ వలస విధానం వల్ల గ్రీన్ కార్డ్ హోల్డర్లు అమెరికాలో బట్టలు విప్పి తనిఖీ చేయించుకోవాల్సి వస్తోంది. కొన్ని నెలలు సొంత దేశంలో ఉండి, తిరిగి అమెరికా వెళ్తుంటే.. తీవ్రమైన విచారణను ఎదుర్కోవాల్సి వస్తోంది. ఎయిర్ పోర్ట్‌లోనే కఠినమైన పరిశీలనకు గురౌతున్నారు. ముఖ్యంగా, అమెరికా వలసదారుల్లో అధికంగా ఉన్న భారతీయులుపై ఈ ప్రభావం అధికంగా ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి.

### దశల వారీగా తనిఖీల సంఖ్యను పెంచుతూ ఇబ్బందులు

ఇటీవల, బయట నుండి యుఎస్‌కు తిరిగి వెళ్తున్న గ్రీన్ కార్డ్ హోల్డర్లలో కొంతమందిని, యుఎస్ ఇమ్మిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకుని విచారించినట్లు పలు మీడియా నివేదికలు వెల్లడించాయి. భారతీయులతో సహా గ్రీన్ కార్డ్ హోల్డర్లను ఎయిర్ పోర్టుల్లో రాత్రిపూట నిర్బంధిస్తున్నారనీ.. దశల వారీగా తనిఖీల సంఖ్యను పెంచుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆందోళనలు వస్తున్నాయి. దీనికి తోడు.. ఇటీవల, అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ సహా అమెరికాలోని అగ్ర రాజకీయ నాయకులు కొందరు.. గ్రీన్ కార్డ్ హోల్డర్లకు యుఎస్‌లో ఉండటానికి నిరవధిక హక్కు లేదంటూ సంచలన కామెంట్లు చేశారు.

యూఎస్ సిటిజన్ షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్(USCIS) ప్రకారం.. అమెరికా ప్రభుత్వానికి ఇష్టం లేకపోతే వారిని బహిష్కరించే హక్కు ఉందని కూడా హెచ్చరించారు. ఈ మాటను కేవలం వైస్ ప్రెసిడెంట్ వాన్స్ మాత్రమే కాదు.. ఆయన భార్య, భారతీయ–అమెరికన్ అయిన ఉషా బాలా చిలుకూరి వాన్స్ కూడా చెప్పడం విశేషం. నిజానికి, గ్రీన్ కార్డ్‌ని అధికారికంగా శాశ్వత నివాసానికి అర్హతగా చెబుతారు. యూఎస్ సిటిజన్ షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్–%ఖూజ×ూ% ప్రకారం.. ఒక వ్యక్తి యునైటెడ్ స్టేట్స్‌లో శాశ్వతంగా నివసించడానికి, పని చేయడానికి ఈ కార్డ్ అనుమతి ఇస్తుంది. అయినప్పటికీ.. గ్రీన్ కార్డ్ హోల్డర్లపై ఎందుకు ఎక్కువ పరిశీలన జరుగుతోందనేది ఇప్పుడు ఆందోళనకు కారణం అవుతోంది.

### భారతీయ గ్రీన్ కార్డ్ హోల్డర్లలో ఎక్కువ ఆందోళన

ప్రస్తుతం, అమెరికాలో ఎవరెవరికి గ్రీన్ కార్డ్ ఉందీ అనే దానిపై యూఎస్ ఇమ్మిగ్రేషన్ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. అయితే, ఇది ముఖ్యంగా భారతీయ గ్రీన్ కార్డ్ హోల్డర్లను ఎక్కువ ఆందోళనకు గురిచేస్తోంది. దీనికి కారణం లేకపోలేదు.. ఇటీవల, ఒక గ్రీన్ కార్డ్ హోల్డర్‌ను ఎయిర్ పోర్టులోనే బట్టలు ఊడదీసి, నిర్బంధించారనే వార్త వైరల్ అయ్యింది. ఈ క్రమంలో, "సెకండరీ తనిఖీలు", "హింసాత్మక విచారణలు" జరుగుతున్నాయని, మీడియా నివేదికలు రావడంతో భయం ప్రారంభమైంది. ఇలాంటి ఒక కేసు ఇటీవల సంచలనంగా మారింది. ఫాబియన్ ష్మిత్ అనే ఒక జర్మనీ జాతియుడు 2023లో చట్టబద్ధంగా తన గ్రీన్ కార్డ్‌ను రెన్యూవల్ చేయించుకున్నారు.

### ష్మిత్‌పై మాదక ద్రవ్యాల ఆరోపణలున్నాయన్న అధికారులు

అయితే, అతని గ్రీన్ కార్డ్ స్టేటస్‌ను.. ఇమ్మిగ్రేషన్ అధికారులు గుర్తించలేదు. ఎక్కడికో వెళ్లి అమెరికా తిరిగొచ్చిన అతన్ని ఎయిర్ పోర్ట్‌లోనే నిర్బంధించారు. అతని తల్లి చెప్పిన వివరాలకు మేరకు.. ష్మిత్‌ని నగ్నంగా మార్చి, హింసాత్మకంగా ప్రశ్నించినట్లు తెలుస్తోంది. అతడు మందులు తీసుకోడానికి కూడా అధికారులు నిరాకరించారు. పైగా, ఐస్ వాటర్‌తో స్నానం చేయించి మళ్లొకసారి విచారించారని ష్మిత్ తల్లి ఆస్ట్రిడ్ సీనియర్ మీడియాకు వెల్లడించారు. అయితే, ష్మిత్ గ్రీన్ కార్డ్‌ను ఎందుకు నిరాకరించారనే విషయం యూఎస్ కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ అధికారులు ఇంకా స్పష్టం చేయలేదు. అయితే, ష్మిత్‌పై మాదక ద్రవ్యాలకు సంబంధించిన ఆరోపణలు ఉన్నట్లు సీబీపీ అధికారులు చెబుతున్నారు. దీని కారణంగా, ష్మిత్ గ్రీన్ కార్డ్‌ను రద్దు చేస్తున్నారనే వాదనలు ఉన్నాయి.

### ఒక వృద్ధ భారతీయుల జంటను ఇలాగే కఠిన పరిశీలన

ఇక, మరో సందర్భంలో.. గ్రీన్ కార్డులు ఉన్న సీనియర్ సిటిజన్లను కూడా అమెరికా అధికారులు టార్గెట్ చేస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. అమెరికా ఎయిర్ పోర్ట్‌లో ఒక వృద్ధ భారతీయుల జంటను ఇలాగే పరిశీలన పేరుతో బాగా ఇబ్బంది పెట్టారనే వార్తలు వచ్చాయి. వీళ్లకు కూడా యుఎస్ నుండి ఇండియాకు వచ్చి, కొన్ని నెలల తర్వాత అమెరికా వెళ్లగా ఎయిర్ పోర్ట్‌లో చేదు అనుభవం ఎదురయ్యింది. తరచుగా భారతదేశాన్ని సందర్శించే ఇలాంటి వారిని సీబిపి అధికారులు లక్ష్యంగా చేసుకుంటున్నట్లు సమాచారం ఉంది. ఇలాంటి వారిని, స్వచ్ఛందంగా వారి శాశ్వత నివాసాన్ని కోల్పోవడానికి ఫారమ్ %×%-407పై సంతకం చేయమని బలవంతం చేస్తున్నట్లు తెలుస్తోంది.

### వారు అమెరికాలో నివాసాన్ని 'వదిలివేసినట్లు' ఆరోపణ

అయితే గ్రీన్ కార్డ్‌లు ఉన్న భారత సంతతికి చెందిన సీనియర్ సిటిజన్లు.. సాధారణంగా శీతాకాలంలో చలి ఎక్కువగా ఉండదని భారతదేశానికి వస్తుంటారు. అమెరికాలో చలి తగ్గిన తర్వాత తిరిగి వెళ్తుంటారు. అయితే, ఇప్పుడు అలా వెళ్లిన వారిని స్క్రూటినీ పేరుతో ఇబ్బందిపెడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అందుకే, భారతదేశానికి చెందిన ఇమ్మిగ్రేషన్ న్యాయవాదులు.. ఒత్తిడిలో కూడా తమ గ్రీన్ కార్డ్‌లను అప్పగించవద్దని హెచ్చరిస్తున్నారు. "ఒక వ్యక్తి 'స్వచ్ఛందంగా' ఫారం %×%-407లో సంతకం చేయకపోతే సరిహద్దులో అధికారులు గ్రీన్ కార్డ్‌ను రద్దు చేయలేరు. నిజానికి, అమెరికా బయట 365 రోజులకు పైగా ఉంటే, వారు అమెరికాలో నివాసాన్ని 'వదిలివేసినట్లు' ఆరోపణలు రావచ్చు. కానీ, ఇలాంటి పరిస్థితిలో వాళ్లు కోర్టును ఆశ్రయించవచ్చు. కాదని, ఎయిర్ పోర్టులో లొంగిపోతే, వాళ్లకు గ్రీన్ కార్డ్ రద్దు అవుతుంది.

### "పబ్లిక్ ఛార్జ్" అనే విధానం కఠినంగా అమలు

నిజానికి, ట్రంప్ ప్రభుత్వం "అమెరికన్లు ఫస్ట్" అనే నినాదాన్ని బలంగా అమలు చేయడానికి కంకణం కట్టకుంది. అందుకే, గ్రీన్ కార్డ్ హోల్డర్లపై కఠిన చర్యలు కూడా ట్రంప్ ఇమ్మిగ్రేషన్ విధానంలో భాగంగానే చూడాలి. ట్రంప్ మొదటి సారి ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు.. వలసదారులు పర్మినెంట్ రెసిడెన్స్ అర్హత సాధించడాన్ని కష్టతరం చేయడానికి "పబ్లిక్ ఛార్జ్" అనే విధానాన్ని కఠినంగా అమలు చేశారు. కాగా, ప్రస్తుత పాలనలో సీబిపి అధికారులు దీని అమలుపై మరింత దూకుడుగా వ్యవహరించడానికి అధికారం ఇచ్చినట్లు తెలుస్తోంది.

### గ్రీన్ కార్డ్ రద్దు అనేది ఒక చట్టపరమైన ప్రక్రియ

అందుకే, ఈసారి, గ్రీన్ కార్డ్ హోల్డర్లలో భయం మరింత పెరిగింది. వాస్తవానికి, గ్రీన్ కార్డ్ రద్దు అనేది ఒక చట్టపరమైన ప్రక్రియ. గ్రీన్ కార్డు ఉన్న ఒక వ్యక్తి వలస చట్టాలను ఉల్లంఘించాడని అమెరికా ప్రభుత్వం నిర్ధారించినప్పుడు.. చట్టపరంగా దాన్ని రద్దు చేయొచ్చు. అయితే, ఇప్పుడు నడుస్తున్న ప్రక్రియ దానికి విరుద్ధంగా.. నిరంకుశంగా మారిందన్నది అందరిలోనూ ఆందోళన కలిగిస్తున్న అంశం.

### అసలు గ్రీన్ కార్డ్‌ను ఏయే సందర్భాల్లో రద్దు చేయొచ్చు..?

అమెరికాలో ఎంతో మంది వలసదారులు ఉంటే భారతీయులకు మాత్రమే ఇంత ఆందోళన ఎందుకు..? అనేది ఇక్కడ పెద్ద ప్రశ్న. అలాగే గ్రీన్ కార్డ్ అనేది ఒక హక్కు కదా.. దాన్ని అధికారులు ఎలా రద్దు చేస్తారనే సందేహం కూడా చాలా మందిలో ఉంటుంది. అయితే, ఇది అమెరికా ఫస్ట్ అనే ట్రంప్ పాలన. ఇక్కడ చిన్న అవకాశం దొరికినా.. తరిమేయడానికి ట్రంప్ ప్రభుత్వం రెడీగా ఉంది. అందులోనూ.. అమెరికాలోని వలసదారుల మొత్తంలో భారతీయులు రెండో స్థానంలో అత్యధికంగా ఉన్నారు. అందుకే, ట్రంప్ కన్ను భారతీయులపై పడింది. అయితే, రాత్రికి రాత్రే వీళ్ల గ్రీన్ కార్డులు రద్దు చేయడం అంత సులువా..? అసలు గ్రీన్ కార్డ్‌ను ఏయే సందర్భాల్లో రద్దు చేయొచ్చు..? అలా రద్దు కాకుండా ఉండాలంటే.. ఎలాంటి జాగ్రత్త తీసుకోవాలి..?

### వలస చట్టాలను ఉల్లంఘిస్తేనే గ్రీన్ కార్డు రద్దు

యునైటెడ్ స్టేట్స్ ఇమ్మిగ్రేషన్ చట్టం ప్రకారం.. గ్రీన్ కార్డ్ హోల్డర్లు అనేక కారణాల వల్ల వారి చట్టబద్ధమైన పర్మినెంట్ రెసిడెంట్ హోదాను కోల్పోయే అవకాశం ఉంది. అయితే, గ్రీన్ కార్డ్ రద్దు అనేది అమెరికా ప్రభుత్వం వలస చట్టాల ఉల్లంఘనను నిర్ధారించినప్పుడు మాత్రమే జరిగే చట్టపరమైన ప్రక్రియ. ఇది సాధారంగా జరిగే తనిఖీలు, చట్ట అమలులో భాగంగా చేసే దర్యాప్తులు, విజిల్‌బ్లోయర్‌ల ద్వారా జరుగుతుంది. ఉదాహరణకు.. యూఎస్ గ్రీన్ కార్డ్ హోల్డర్లు ఆరు నెలలకు పైగా విదేశాల్లో ఉంటే.. వాళ్లు తిరిగి అమెరికాకు వచ్చినప్పుడు వాళ్లను ప్రశ్నించవచ్చు.

### తరచుగా ఎక్కువ కాలం అమెరికా బయట ఉంటే హెచ్చరికలు

అయితే, రీ–ఎంట్రీ పర్మిట్ లేకుండా ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం బయట ఉంటే.. వాళ్లు, INA 101(a)(13)(C) కింద ఆటోమేటిక్‌గా వారి హోదాను కోల్పోయే అవకాశం ఉంది. ఇక, రీ–ఎంట్రీ పర్మిట్ ఉన్నప్పటికీ, తరచుగా ఎక్కువ కాలం అమెరికా బయట ఉన్నా కూడా అధికారులు హెచ్చరికలు జారీ చేయొచ్చు. సరిగ్గా, ఇదే పాయింట్‌ని ప్రస్తుతం అమెరికన్ అధికారులు అవకాశంగా మార్చుకున్నారు. స్వదేశాల్లో ఎక్కువ కాలం గడిపే చాలా మంది వృద్ధుల గ్రీన్ కార్డ్‌లను లక్ష్యంగా చేసుకుని ఎయిర్ పోర్టుల్లోనే వారి పర్మినెంట్ రెసిడెంట్ కార్డును అప్పగించమని ఒత్తిడి చేస్తున్నారు.

### జాతీయ భద్రతా సమస్యలను కారణంగా చూపి గ్రీన్ కార్డ్ రద్దు

# బాబు పవన్ ల మధ్య ఉన్న బంధం అదేనా ?



అమరావతి,ఏపీలో టీడీపీ కూటమి గత పది నెలలుగా అధికారంలో కొనసాగుతోంది. ఇక ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నారు. ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ఉన్నారు. కూటమిలో టీడీపీ పెద్దన్నగా ఉంటే జనసేన కీలక స్థానంలో ఉంది. బీజేపీ కేంద్ర స్థాయిలో ఉంటూ మార్గదర్శకత్వం చేస్తోంది. దాంతో ఈ కూటమి మరింత కాలం పదిలంగా ఉంటుందన్నది అందరిలో ఉంది.ఎందుకు అంటే చంద్రబాబుకు ఈ పొత్తులు కొనసాగాలని ఉంది. పవన్ కళ్యాణ్ అయితే బాహాటంగా పదిహేనేళ్ల పాటు ఈ పొత్తులు కొనసాగుతాయని స్పష్టం చేస్తూనే ఉన్నారు. కేంద్రంలో మోడీ అమిత్ షా అయితే టీడీపీ జనసేనలతో బంధం ఇంకా చాలా కాలం కొనసాగాలని చూస్తున్నారు.ఈ విధంగా చూస్తే కూటమిలోని ప్రధాన పార్టీల మధ్య అధినాయకుల మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేనే లేవు అని అంటున్నారు. అయితే మధ్య మధ్యలో చిన్న చిన్న విషయాలను హైలెట్ చేస్తూ జనసేన టీడీపీల మధ్య ఏదో గ్యాప్ ఉందని ప్రచారం చేస్తున్నారని అంటున్నారు. జనసేన ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ నాగబాబు అన్న మాటలను పట్టుకుని సోషల్ మీడియాలో ఒక రేంజిలో డైలాగ్ వార్ సాగుతూ వచ్చింది.దాంతో ఇంకేముంది కూటమి విచ్చిన్నం అవుతుందని జనసేన టీడీపీ వేరుపడతాయని అంతా అనుకునే సీన్ ఉంది. కానీ అలాంటిది ఏమీ లేదని చంద్రబాబు పవన్ మధ్య ఉన్న బంధం తెలియచేస్తోంది అని అంటున్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఈ ఇద్దరు నేతలు ఎంతో అన్యోన్యంగా మెలిగారు. ప్రభుత్వం సాధించిన విజయాల వెనక బాబు ఉన్నారని పవన్ చెబుతూనే ఉన్నారు.ఎస్సీ వర్గీకరణకు రూపకర్త బాబు అని నిండు సభలో ఆయన కొనియాడారు. చంద్రబాబు విజన్ ని ఎపుడూ పవన్ మెచ్చుకుంటూనే ఉన్నారు. ఇక చంద్రబాబు సైతం అసెంబ్లీలో అరకు టీ షాప్ ప్రారంభం వేళ స్వయంగా కాఫీని తెచ్చి అందించడం కూడా విశేషంగా చూడాలి.దీనిని చూసిన వారు అంతా బయట ప్రచారం తప్పించి చంద్రబాబు పవన్ ల మధ్య ఎలాంటి గ్యాప్ అయితే లేనే లేదని అంటున్నారు. ఇంకో విషయం ఏమిటి అంటే చిన్న చిన్న వాటిని పెద్దవి చేసుకుంటూ కూటమిని ఇబ్బందుల పాలు చేసుకునే తత్వం బాబుకు పవన్ కి అసలు లేదని అంటున్నారు.పైగా పది కాలాల పాటు ఈ బంధం కొనసాగాలని వారు మనసారా ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. చాలా పరిపక్వతతో పార్టీలు ఉన్న సందర్భంగా కూటమి కి ఎలాంటి ఢోకా లేదని అంటున్నారు. ఇక చంద్రబాబు విషయం చూస్తే 2018లో ఒకసారి ఎన్డీయే నుంచి బయటకు వచ్చారు. అప్పటి పరిస్థితులను ఆయన చూశారు. 2019 ఎన్నికల్లో నష్టం కూడా చూశారు.అందువల్ల ఆయన మరోసారి అలాంటివి చేయరని అంటున్నారు. ఇక బీజేపీ టీడీపీల మధ్య ఎలాంటి పొరపొచ్చాలు వచ్చినా సర్దుబాటు చేసేందుకు పవన్ కచ్చితంగా ఉంటారని ఆయన కూటమి విషయంలో చేసేందుకు ఎంతదాకా అయినా సిద్ధపడతారు అని అంటున్నారు. మొత్తానికి చూస్తే ఈ కూటమి నిరాటంకంగా కొనసాగేదే తప్ప మధ్యలో ఆగేది కాదని అంటున్నారు.

# నేను ఆర్డర్స్ ఇస్తే.. కేటీఆర్ ఇంటి తలుపులు పగలగొట్టి.. సీఎం స్ట్రాంగ్ వార్నింగ్



హైదరాబాద్, టెంపర్‌మెంట్‌లో తగ్గేదేలే.. అంటూ సీఎం రేవంత్‌రెడ్డి తేల్చి చెప్పేశారు. 20 ఏళ్లైనా రాజకీయాల్లో తన టెంపర్‌మెంట్ మార్చుకోలేదని.. మార్చుకోబోనని అన్నారు. ట్రాన్స్‌ఫార్మ్ కావాలని కొందరు తనకు సలహాలిస్తున్నారు కానీ.. తాను హుందాగా ఉంటే అర్థం చేసుకునే వాళ్లు ఉండాలిగా అంటూ కొట్టిపడేశారు. సీఎంగా ఉంటూ రేవంత్‌రెడ్డి అలా మాట్లాడుతారా అంటూ ఇన్నాళ్లు కేటీఆర్, హరీశ్ రావులు చేస్తున్న బ్లేమ్ గేమ్‌పై ఇలా సూటిగా, సుత్తి లేకుండా కౌంటర్ ఇచ్చారు. తాను మారేదే లేదని.. టెంపర్‌మెంట్ తగ్గించుకునేదే లేదని తేల్చిపడేశారు రేవంత్. ముఖ్యమంత్రిగా విజడమ్‌లో తన స్కిల్ అప్‌గ్రేడ్ చేసుకుంటున్నానని చెప్పారు.సీఎం రేవంత్ రెడ్డి చాలా కూల్‌గా.. స్మూత్‌గా.. కేటీఆర్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. రొటీన్‌కు భిన్నంగా ఏమాత్రం ఆవేశపడకుండా.. ఏమాత్రం ఉగ్రరూపం ప్రదర్శించకుండా.. చాలా పొలైట్‌గా తాను తలుచుకుంటే ఏం చేయగలనో చక్కగా వివరించి హెచ్చరించారు. తెలంగాణ గరం.. నరం.. బేషరం.. అనే నానుడు ఉందని గుర్తు చేశారు. రాజకీయాల్లో మొదటి పదేళ్లు గరం గరంగా ఉంటారని.. మరో పదేళ్లు నరం.. ఆ తర్వాత పదేళ్లు బేషరంగా బతుకుతారనే సామెత సరికాదన్నారు. తాను మరో పదేళ్లు సీఎంగా ఉన్నా.. ఇంతే పవర్‌ఫుల్‌గా ఉంటానని తేల్చి చెప్పారు.

**కేటీఆర్ వీపు పగలకొట్టించలేనా?**

సోషల్ మీడియాలో తనపై, తన సర్కారుపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని తప్పుబట్టారు సీఎం రేవంత్ రెడ్డి. పాలనపై పట్టు లేదని, ప్రజల్లో కోపం ఉందంటూ సోషల్ మీడియాలో బీఆర్ఎస్ పెయిడ్ పోస్టులతో చేస్తున్న న్యూసెన్స్‌పై మండిపడ్డారు. ఆనాడు ప్రొఫెసర్ కోదండరాం ఇంటి తలుపులు పగలగొట్టినట్టు.. ఇప్పుడు కేటీఆర్ ఇంటి తలుపులు పగలగొట్టి.. వీపు పగలకొట్టించలేనా? అని సూటిగా ప్రశ్నించారు. అప్పుడు ఉన్నది ఇదే పోలీసులు.. ఇప్పుడూ అదే అధికారులు ఉన్నారని గుర్తు చేశారు. సీఎంగా తాను ఆర్డర్స్ ఇస్తే పోలీసులతో కేటీఆర్‌ను, బీఆర్ఎస్ నేతలను అణిచివేయలేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను గడీల్లో పెరగకున్నా.. నల్లమల్ల అడవుల్లో క్రూర మృగాల మధ్య పెరిగానని.. ఏం తెలీకుండానే 20 ఏళ్లు ప్రతిపక్షంలో రాణించానా? అంటూ గట్టిగానే జవాబు చెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. రాజు అనే వాడు విజ్ఞతతో ఉండాలని తాను సహనం ప్రదర్శిస్తున్నా.. లేదంటేనా.. అంటూ వార్నింగ్ ఇచ్చారు ముఖ్యమంత్రి.

**ఫేక్ ప్రచారం దుమ్ముదులిపిన రేవంత్**

ప్రజలకు తన మీద కోపం ఉందని బీఆర్ఎస్ చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని తప్పుబట్టారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రజలకు తన మీద ఎందుకు కోపం ఉంటుందని.. రైతులకు రుణమాఫీ చేసినందుకా? 50 లక్షల కుటుంబాలకు ఉచిత కరెంట్ ఇస్తున్నందుకా? 43 లక్షల మంది ఆడబిడ్డలకు 500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నందుకా? నిరుద్యోగులకు ఉద్యోగ పత్రాలు ఇస్తున్నందుకా? మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించినందుకా? తన మీద ప్రజలకు ఎందుకు కోపం ఉంటుందని సీఎం రేవంత్ సూటిగా ప్రశ్నించారు. పదేళ్లు అక్రమంగా సంపాదించుకున్న నల్లధనంతో.. సోషల్ మీడియాలో అడ్డగోలు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు.రేవంత్‌కు పాలనలో పట్టు రాలేదని ఎలా అంటున్నారు? రోజుకు 18 గంటలు పని చేస్తున్నానని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో సచివాలయంలో అడుగు కూడా పెట్టనిచ్చే వారు కాదని.. ఇప్పుడు అదే సెక్రటేరియట్‌లో బిల్లులు రాలేదని కొందరు ధర్నాలు కూడా చేస్తున్నారని.. తామే అనుమతి ఇవ్వక పోతే సచివాలయంలోకి సామాన్యులు వచ్చే వారా అని నిలదీశారు.రవీంద్రభారతిలో జరిగిన "ప్రజాపాలనలో కొలువుల పండుగ" సందర్భంగా 922 మందికి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య నియామక పత్రాలు అందజేశారు సీఎం రేవంత్‌రెడ్డి. 10 నెలల్లో 59 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని చెప్పారు. దేశంలోనే అభివృద్ధికి చిరునామా దక్షిణాది రాష్ట్రాలని.. అందులోనూ తెలంగాణ మరింత ముందుందని అన్నారు. మన రాష్ట్రంలో నిరుద్యోగ శాతం 8 నుంచి 6కు తగ్గిందని.. దేశంలో అతితక్కువగా ధరల పెరుగుదల 1.3 శాతం ఉన్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని లెక్కలు చెప్పారు. ఇదంతా సుపరిపాలనకు నిదర్శనమని తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి.

# జగన్ ఒక సద్దాం హుస్సేన్...పోలిక సరిపోయిందా ?

విజయవాడ:జగన్ కి ఎన్ని పేర్లో. మరెన్ని పోలికలో. ఆయనకు ఇలాంటి పోలికలు పెడుతూ కొత్త పేర్లు పెడుతున్న వారు ఆయనకు ఆప్తులు కారు, ప్రత్యర్ధులే. చంద్రబాబు అయితే డ్రగ్స్ లార్డ్ పాబ్లో ఎస్కోబార్ తో పోల్చారు. ఇపుడు ఆయన తనయుడు మంత్రి నారా లోకేష్ అయితే ఏకంగా సద్దాం హుస్సేన్ తో పోలిక పెడుతూ జగన్ మీద హాట్ కామెంట్స్ చేశారు. ఇదంతా దేనికి అంటే విశాఖపట్నంలోని రుషికొండ కొండపై ఉన్న చిన్న పర్యాటక శాఖ విల్లాలను సైతం జగన్ తన విలాసం కోసం ఏకంగా ఎక్కడా లేని విధంగా సకల సౌకర్యవంతమైన రాజభవనంగా మార్చారని ఆయా ఆరోపిస్తూ చేసిన కామెంట్స్ ఇవి. ఈ నేపథ్యంలోనే వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సద్దాం హుస్సేన్ మధ్య ఉన్న పోలికలు ఏమిటి అన్నవి నారా లోకేష్ తనదైన శైలిలో చూపించారు. జగన్ గురించి ఆయన చెబుతూ ఏకంగా మూడు దశాబ్దాల పాటు తానే ఏపీలో అధికారంలో ఉంటారని భావించి విశాఖలో ఆ రాజభవనాన్ని నిర్మించారని లోకేష్ విమర్శించారు. విశాఖలో ఈ భవనం నిర్మాణం ద్వారా అక్కడకు వచ్చే పర్యాటకులకు ఆహ్లాదకరమైన బీచ్ దృశ్యాన్ని సైతం చూడడానికి లేకుండా చేశారని నిందించారు. అలా జగన్ తనను తాను ఆంధ్రాకు చెందిన సద్దాం హుస్సేన్ అని భావించి పెద్ద రాజభవనాన్ని నిర్మించారని అన్నారు.ఇక రుషికొండ వద్ద జగన్ ఏకంగా మూడు గొప్ప నిర్మాణాలను నిర్మించారని సెటైర్లు వేశారు. వాటిలో ఒకటి తన కోసం రెండు తన కుమార్తెల కోసం నిర్మించారని ఇక తన భార్య కోసం ఒక ప్రత్యేక క్యాంప్ ఆఫీస్ నే ఏర్పాటు చేశారని లోకేష్ కామెంట్స్ చేశారు.లోకేష్ సద్దాం హుస్సేన్ తో పోలిక పెట్టడానికి కారణం మాజీ ఇరాకీ నియంత సద్దాం హుస్సేన్ కూడా అందమైన రాజభవనాలను నిర్మించడానికి విలాసవంతమైన జీవనశైలిని ఆస్వాదించడానికి ప్రసిద్ధి చెందాడని చెబుతారు. అంతే కాదు ఆయనకు భారీ నిర్మాణాలలో పెద్ద హాళ్లు పెద్ద గదులు, ఖరీదైన ఇటాలియన్ పాలరాయి విలాసవంతమైన ఫిట్టింగులతో కూడిన భవనాలు నిర్మాణాలు ఉన్నాయని చెబుతారు. అయితే ఇవన్నీ ప్రజా నిధులతో నిర్మించబడ్డాయని లోకేష్ చెబుతూ అందుకే సద్దాం హుస్సేన్ తో పోలిక జగన్ కి తెచ్చాను అన్నారు.ఇక జగన్ విషయంలో మరో మాట కూడా ఆయన చెప్పారు జగన్ ఎప్పుడూ భయంతో జీవించే వ్యక్తిగా



అభివర్ణించారు. ఆయన తన చుట్టూ ఎపుడూ వేయి మంది భద్రతా సిబ్బంది ఉండేలా చూసుకోవడం కోసమే ఈ భారీ విలాసవంతమైన రాజ మందిరాన్ని లోకేష్ ఆరోపించారు.ఇక ఇంతటి విలాసవంతమైన రుష్కొండ ప్యాలెస్ కోసం రాష్ట్ర పర్యాటక శాఖ ఏకంగా 500 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని, అయితే అక్కడ అందమైన కొండలని నాశనం చేశారన్న కారణంతో , పర్యావరణం, అటవీ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ 200 కోట్ల రూపాయల జరిమానా విధించిందని చెప్పారు. ఇలా చూస్తే కనుక జరిమానా తో కలుపుకుని రుషికొండ ప్యాలెస్ మొత్తం ఖర్చు 700 కోట్ల రూపాయలకు పెరిగిందని ఆయన జగన్ చేసిన ఆ రుషికొండ నిర్వాకాన్ని సభలో గట్టిగానే చాటారు.ఇక జగన్ కి కేవలం నలుగురు మాత్రమే కుటుంబ సభ్యులు ఐ అందులో తల్లికి సోదరికి చోటు లేదని ఆయన ఎద్దేవా చేశారు. మరి ఈ నలుగురికీ ఇంతటి పెద్ద ప్యాలెస్ అవసరమా అని అన్నారు. దేశాన్ని ఏలే ప్రధాని నరేంద్ర మోడీకి కూడా నివసించడానికి అంత గొప్ప ప్యాలెస్ లేదని లోకేష్ అంటూ జగన్ అంటే అదే మరి అని కామెంట్స్ చేశారు.మొత్తానికి చూస్తే జగన్ ని సద్దాం హుస్సేన్ తో లోకేష్ పోల్చుతూ చేసిన ఆ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆనాడు చంద్రబాబు జగన్ ని డ్రగ్స్ లార్డ్ పాబ్లో ఎస్కోబార్ తో పోలిచినపుడూ ఇదే స్థాయిలో వైరల్ అయింది. మరి జగన్ ఇంకెంతమంది అంతర్జాతీయ నేతల పోలికలతో ముందుకు వస్తారో చూడాలని అంటున్నారు.

# భారత్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోంది.. మరోసారి పాక్ ఆరోపణలు..



సెంట్రల్ డెస్క్:పాకిస్తాన్ వరసగా దాడులకు గురవుతోంది. ముఖ్యంగా బలూచిస్తాన్‌లో "బలూచ్ లిబరేషన్ ఆర్మీ(బీఎల్ఏ)" పాక్ ఆర్మీపై దాడులు చేస్తోంది. బలూచిస్తాన్ విముక్తి కోసం పోరాడుతోంది.కొన్ని రోజుల క్రితం, క్వెట్టా నుంచి పెషావర్ వెళ్తున్న జఫర్ ఎక్స్‌ప్రెస్‌ని హైజాక్ చేసి, 200 మందికి పైగా పాక్ ఆర్మీ, ఐఎస్ఐ సిబ్బందిని హతం చేశారు. ఆ తర్వాత కొన్ని రోజులకే పాక్ భద్రతా సిబ్బంది కాన్వాయ్ లక్ష్యంగా బీఎల్ఏ విరుచుకుపడింది. ఈ ఘటనలో 90 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. అటు ఖైబర్ ఫఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో పాక్ తాలిబన్లు తీవ్రంగా దాడులు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో పాకిస్తాన్, భారత్ ప్రమేయం ఉందని ఆరోపణలు చేస్తోంది. పాకిస్తాన్‌లో భారత్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని, తమ దేశాన్ని అస్థిర పరచడానికి ప్రయత్నిస్తోంది అక్కడి నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. "ఇది చాలా స్పష్టంగా ఉంది. భారత్ తమ దేశంలో హత్యలను స్పాన్సర్ చేస్తోంది" అని పాక్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి షఫ్కత్ అలీ ఖాన్ అన్నారు. "భారత ప్రమేయం స్పష్టంగా ఉంది. వారు పాకిస్తాన్‌లో ఉగ్రవాదంలో పాలుపంచుకున్నారు. రెండవది, ఇది కేవలం పాకిస్తాన్‌ను మాత్రమే కాదు, వారు మొత్తం ప్రాంతాన్ని, అన్ని దక్షిణాసియా దేశాలను అస్థిరపరచడానికి ప్రయత్నిస్తున్నారు" అని ఆరోపించాడు. పాకిస్తాన్‌లో ఉగ్రవాదాన్ని రెచ్చగొట్టడంలో,బలూచిస్తాన్‌ను అస్థిరపరచడంలో భారత ప్రమేయం ఉందని మాకు తెలుసు అని అన్నారు.మరోసారి పాక్ జమ్మూ కాశ్మీర్ అంశాన్ని ప్రస్తావిస్తూ.. పాకిస్తాన్ శాంతియుత సహజీవనాన్ని విశ్వసిస్తుందని విదేశాంగ కార్యాలయ ప్రతినిధి అన్నారు. దక్షిణాసియాలో శాశ్వత శాంతికి, సంబంధిత ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలు మరియు కాశ్మీరీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా జమ్మూ కాశ్మీర్ వివాదానికి శాంతియుత పరిష్కారం చాలా అవసరం అని అన్నారు. జాఫర్ ఎక్స్‌ప్రెస్ ఘటనను భారత్ ఎందుకు ఖండించలేదని షఫ్కత్ అలీ ఖాన్ ప్రశ్నించారు.

# పథకాల పేర్లు మార్పులు..రాజకీయ రచ్చ చేస్తున్న నేతలు



విశాఖపట్టణం,ఆంధ్రప్రదేశ్‌లో పేర్లమార్పు వివాదం మరోసారి రాజకీయరచ్చ రేపుతోంది. మొన్న హెల్త్ యూనివర్సిటీ– ..నిన్న కడప జిల్లా..తాజాగా విశాఖ క్రికెట్ స్టేడియం..ఇలా పేర్లను తొలగించడంపై వైరాపా ఆందోళనలకు దిగుతోంది. ఇందులో విశాఖ స్టేడియం ఇప్పుడు పేరు మార్చుకుంది. గతంలో హెల్త్ వర్సిటీకి ఎన్నో ఏళ్లుగా ఎన్టీఆర్ పేరు ఉండేది. జగన్ దానిని కెటికి వైఎస్ పేరు తగిలించారు. కడప జిల్లాను కేవలం వైఎస్సార్ జిల్లాగా చేశారు. ఇక్కడ ప్రజల సెంటిమెంట్‌ను దెబ్బతీసారు. జగన్ అధికారంలోకి రాగానే కూల్చివేతలతో మొదలు పెట్టారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భవనాన్ని కూల్చారు. ఇలా ప్రభుత్వాలు ప్రజల సొమ్ముతో ఆడుకుంటున్నాయి. ఇష్టారాజ్యంగా పేర్లు మారుస్తున్నారు.

దీనికి స్వస్తి పలకాల్సి ఉంది. అందుకే ఇప్పుడు టిడిపి కూటమి ప్రభుత్వం వైఎస్సార్ కడప జిల్లాగా మార్చింది., ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరును యధాతథంగా మార్చేసింది. ప్రభుత్వం. అటు– పథకాలకు..ఇటు– కట్టడాలకు దివంగత సీఎం వైఎస్ పేరు తొలగించడంపై వైసీపీ మండిపడుతోంది... ప్రభుత్వ తీరును నిరసిస్తూ విశాఖలో ఆందోళనకు పిలుపునిచ్చింది.. దీంతో అక్కడ వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన కార్యకర్తలు వైఎస్ పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఇటీవలే వైయస్ఆర్ జిల్లా పేరును వైయస్ఆర్ కడప జిల్లాగా..వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ– పేరును తాడిగడప మున్సిపాలిటీగా మార్పు చేస్తూ ఏపీ కేబినెట్ నిర్ణయం తీసుకుంది... ఇప్పుడు తాజాగా విశాఖలోని డాక్టర్ వైఎస్ఆర్ ఏసీబీ వీడీసీఎం స్టేడియం పేరులో..వైఎస్ఆర్ పేరు మాయమయింది. దీంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నాగార్జున యూనివర్సిటీలో వైఎస్ విగ్రహాన్ని తొలగించారని.. బాపట్లలో వైఎస్సార్ విగ్రహాన్ని తగలబెట్టారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.. విశాఖలోని స్టేడియంకు వైఎస్ఆర్ పేరును తొలగించడాన్నినిరసిస్తూ నేడు స్టేడియం దగ్గర ఆందోళనకు దిగారు. ఏపీలో అధికారం మారినప్పుడల్లా పేర్ల మార్పుపై రాజకీయ రచ్చ కొనసాగుతోంది. గతంలో విజయవాడ లోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ– పేరును వైసీపీ ప్రభుత్వం వైయస్సార్ హెల్త్ వర్సిటీగా మార్చింది. ఇది కావాలని చేసి లేని రచ్చను చేసింది. అధికారంలోకి రాగానే తిరిగి ఎన్టీఆర్ పేరును హెల్త్‌వర్సిటీకి పెట్టింది కూటమి ప్రభుత్వం. విశాఖ సీతకొండ హిల్‌వ్యూ పాయింట్‌ను గత వైసీపీ ప్రభుత్వం.. వైయస్ పేరు పెట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనికి అబ్దుల్ కలామ్ వ్యూ పాయింట్‌గా పేరు మార్చింది. 2019లో అధికారంలోకి వచ్చిన తరువాత టీడీపీ హయాంలో అమలైన పలు పథకాల పేర్లను మార్చేసింది జగన్ ప్రభుత్వం.. జగనన్న, వైఎస్ఆర్ పేర్లతో పథకాలను అమలు చేసింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్, వైఎస్ఆర్ పేర్లతో ఉన్న పథకాలకు కొత్త పేర్లు పెట్టింది. జగనన్న అమ్మఒడి పేరును తల్లికి వందనంగా మార్చగా.. జగనన్న విద్యా కానుక పథకాన్ని 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' అని పేరు పెట్టారు. అలాగే, జగనన్న గోరుముద్దను 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం'గా మార్పు చేశారు. జగనన్న ఆణిముత్యాలును 'అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం'గా మార్చింది ప్రభుత్వం. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెనల పథకాల పేర్లను 'పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్'గా మార్చారు. జగనన్న విద్యాదీవెన పథకం 'అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి'గా మార్చింది కొత్త ప్రభుత్వం. అలాగే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పేరు కాస్తా.. ఎన్టీఆర్ ఆరోగ్య భరోసాగా మారింది. రాష్ట్రంలో వైఎస్ పేరు కనిపిస్తే కూటమి పార్టీలకు భయం పుడుతోందని..అందుకే ఇలాంటి చర్యలకు దిగుతున్నారని వైసీపీ మండిపడుతోంది.

# దిశా సాలియన్ ఎవరు..? ఆదిత్య ఠాక్రేకు సంబంధం ఏమిటి..?

ముంబై:సెలబ్రిటీ మేనేజర్ దిశా సాలియన్ మరణం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఐదేళ్ల క్రితం జూన్ 8, 2020న ముంబైలోని మలాడ్ ప్రాంతంలోని ఒక భవనం 14వ అంతస్తు నుంచి పడి మరణించింది.ప్రారంభంలో, దీనిని పోలీసులు యాక్సిడెంటల్ డెత్ రిపోర్ట్(ఏడీఆర్)గా నమోదు చేశారు. ఈ మరణం చుట్టూ అనేక వివాదాలు నెలకొని ఉన్నాయి. దిశా సాలియన్ బాలీవుడ్‌లో అనేక మందికి మేనేజర్‌గా పనిచేశారు. ఇందులో దివంగత నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ కూడా ఉన్నారు.తాజాగా, దిశా సాలియన్ తండ్రి సతీష్ సాలియన్ బాంబే హైకోర్టులో తన కూతురు మరణంపై పిటిషన్ దాఖలు చేశారు. తన కూతురిపై అత్యాచారం చేసి, హత్య చేసినట్లు పిటిషన్‌లో ఆరోపించడం గమనార్హం. జూన్ 8న దిశా తన ఇంట్లో హోమ్ పార్టీ నిర్వహించిందని ఆమె తండ్రి కూడా పేర్కొన్నారు. ఈ పార్టీకి ఆదిత్య థాకరే, అతని బాడీగార్డ్‌తో పాటు నటులు సూరజ్ పంచోలి, డినో మోరియా కూడా హాజరయ్యారు. శివసేన (యూబీటీ) ఎమ్మెల్యే ఆదిత్య ఠాక్రే ప్రమేయం ఉందని పిటిషన్‌లో పేర్కొనడం తాజా వివాదానికి కారణం.దిశా సాలియన్ మరణించిన 6 రోజుల తర్వాత సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ తన ఫ్లాట్‌లో ఆత్మహత్యకు పాల్పడటం కూడా సంచలనంగా మారింది. మాజీ మేనేజర్ దిశతో సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ప్రేమించుకున్నారనే వార్తలు కూడా ఉన్నాయి. ఇలా కొన్ని రోజుల వ్యవధిలోనే ఇద్దరి మృతి చెందడం సంచలనంగా మారింది. సతీష్ సాలియన్ తన పిటిషన్‌లో, దిశాపై ఆదిత్య ఠాక్రే దాడికి పాల్పడినట్లు ఆరోపించారు. పిటిషన్ ప్రకారం, దిశా, సుశాంత్ సింగ్ పోస్టుమార్టం టైమ్‌లను కూడా ఎత్తిచూపారు. దిశా పోస్టుమార్టానికి 50 గంటలు ఆలస్యమైనట్లు పేర్కొంది. ఈ రెండు మరణాలు



జరిగిన సమయంలో ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని మహావికాస్ అఘాడీ ప్రభుత్వంలో ఉంది. ఈ రెండు మరణాలకు ఆదిత్య ఠాక్రేకు సంబంధం ఉందని బీజేపీ పదేపదే ఆరోపిస్తోంది.ఇప్పుడు దిశా సాలియన్ అంశం మహారాష్ట్రలో రాజకీయ అంశంగా మారింది. తన ప్రతిష్టను దిగజార్చేందుకే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారంటూ ఆదిత్య ఠాక్రే అన్నారు. ఈ వివాదం వెనక బీజేపీ ప్రభుత్వం ఉందని ఆరోపించారు. తాను ఈ ఆరోపణలన్నింటికి కోర్టులో సమాధానం ఇస్తామని చెప్పారు. సంజయ్ రౌత్ మాట్లాడుతూ.. "దిశా తండ్రి పిటిషన్ వెనక ఏదో శక్తి ఉంది. ఔరంగజేబు సమస్యను పక్కదారి పట్టించేందుకు ఈ చర్చని తీసుకువచ్చారు" అని ఆరోపించారు. మరోవైపు, మహారాష్ట్ర మంత్రి నితేష్ రాణే మాట్లాడుతూ.. అప్పటి మహా వికాస్ అఘాడీ కూటమి నిజాన్ని కప్పిపుచ్చిందని ఆరోపించారు.

# ఐపీఎస్ అభిషేక్ మహంతికి ఊరట..



హైదరాబాద్,ఐపీఎస్ అభిషేక్ మహంతికి స్వల్ప ఊరట లభించింది. ఏపీకి వెళ్లాలన్న కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను హైకోర్టు సోమవారం వరకు నిలిపివేసింది. ఈ అంశంపై కేంద్రంతో పాటు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను మార్చి 24కు వాయిదా వేసింది.రాష్ట్ర విభజన సందర్భంగా కేటాయించిన ఏపీలో చేరాలని మహంతికి కేంద్రం గత నెల ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. ఆ ఉత్తర్వులను సవాలు చేస్తూ ఐపీఎస్ అభిషేక్ మహంతి క్యాట్‌ను ఆశ్రయించడంతో క్యాట్ కేంద్ర ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది.దీంతో క్యాట్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ అభినంద్‌కుమార్ షావిలి, జస్టిస్ తిరుమలాదేవీ ధర్మాసనం విచారణ చేపట్టింది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com